రామప్ప పర్యాటక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టుల పనులు

## త్వరితగతిన పూర్తి చేయాలి

పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సభర్వాల్

7 లో






# సూర్య

దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 7 | జనవరి | 2025 | పేజీలు : 21


## జనవరి 26 నుండి

# రైతు భరోసా

- 4 సంవత్సరాల్లో 80 లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించే లక్ష్యంగా ముందుకెళ్లుతున్నాం
- జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తాం
- జనవరి 31లోగా అత్యంత పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను అందిస్తాం
- 25 లక్షల 65 వేల మంది రైతులకు 22 వేల కోట్ల నిధులతో 2 లక్షల లోపు రుణ మాఫీ చేశాం
- వరంగల్ ప్రాముఖ్యతను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి
- రెవెన్యూ, గృహ, నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జనవరి 06: ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న పేదోడి కల నెరవేర్చాలనే దృడ సంకల్పం తో ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లు మంజూరు చేస్తూ 4 సంవత్సాల లో 80 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మించే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకెళ్తున్నదని రెవెన్యూ, గృహ, నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మంది రంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ , ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ,

మిగతా 2లో..



## రాష్ట్రంలో ఆర్టీసీని

# అభివృద్ధిలో తెచ్చాం

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హనుమకొండ లో ఎలక్ట్రికల్ బస్సులను ప్రారంభించిన మంత్రులు

పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ

హనుమకొండ సూర్య ప్రతినిధి, జనవరి 0 6, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ హయాగ్రీవా చారి మైదానంలో వరంగల్ రీజియన్ కు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 50 ఎలక్ట్రికల్ బస్సులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార

మిగతా 2లో..

## తెర పైకి గిరిపురం మండలం

పలుమార్లు దరఖాస్తు...జయపజయాలను శాసిస్తు

కనికట్టు రాజకీయ ఎత్తుగడ లకు వేదిక

గత పాలకుల నాన్చుడు ధోరణి తో ఏర్పాటు జాప్యం

చక్రం తిప్పుతున్న కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి

గిరిపురం మండలం ఏర్పాటు కై మంత్రులకి వినతి పత్రం

సానుకూలంగా స్పందించిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే




4 లో



## కోటగుళ్ళు శిల్ప సంపదను

# భావితరాలకు అందించాలి

5 లో

కోటగుళ్ళు, గణపసముద్రం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి

నెలాఖరులోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలి.... పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలి

పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

సాస్కి పథకంలో చేపట్టే పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ, కార్యదర్శి పురావస్తు శాఖ డైరెక్టర్ స్మితా సభర్వాల్

## ఏసీబీ దాడుల్లో

# తొర్రూర్ సిఐ అరెస్ట్

బియ్యం వ్యాపారి వద్ద 5 ల క్షల డిమాండ్

అవినీతి ఆరోపణలతో ఏసిబి దాడులు

ఏసిబి అదుపులో సిఐ




7 లో

# జనవరి 26 నుండి రైతు భరోసా

మొదటి పేజీ తరువాయి..

ప్రజాప్రతినిధులతో కలిసి వరంగల్ ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం 10 సంవత్స రాలలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఇస్తామని కలలు కలలుగానే ఉంచిందన్నారు. ఇళ్ల నిర్మాణం చేసి మొండిగా వదిలేసిందన్నారు. పేదోడి కల నెరవేర్చాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్లుతుందని అందులో భాగంగా జనవరి 31 లోగా అత్యంత పారదర్శకంగా అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ను అందిస్తామన్నారు. దరఖాస్తు చేసు కున్న ఏ ఒక్క పేదవాడు కూడా అభద్రతకు లోను కావద్దని చెప్పారు. రాజకీ యాల కతీతంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ను అందిస్తామన్నారు. ఇందిర మ్మ ఇళ్లకు దర ఖాస్తు చేసుకొని అర్హులైన వారు సంబంధిత ఎంపిడిఓ కార్యాల యంలోఆఫ్ లైన్ లో దర ఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అధికారులు యాప్ లో నమోదు చేస్తారని చెప్పారు. గత ప్రభుత్వం మొండి గోడలతో వదిలేసిన 1.5 లక్షల ఇళ్లు పూర్తి చేస్తామన్నారు. ప్రజా పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 80 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కొరకు దరఖాస్తు చేసుకోగా ఇంటింటికి సర్వే నిర్వహించి ఇప్పటికే 65 లక్షల మంది వివరాలు ఆప్ ద్వారా సేకరించామన్నారు. గతంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్‌లను అర్హులకు కేటాయించి తలుపులు మరమ్మతులకైన ఖర్చు చెల్లిస్తామన్నారు.

### 26వ తేది నుండి రైతు భరోసా...

భారత రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు పూర్తిఇ చేసుకుంటున్న సందర్భంగా జనవరి 26 వ తేది నుండి వ్యవసాయ యోగ్యత గల భూమికి ప్రతి సంవత్సరం ఎకరాకు రైతు భరోసా క్రింద 12 వేల రూపాయలు అందిస్తామన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని విధంగా భూమి లేని పేద వ్యవసాయ కూలీలకు రూ. 12 వేలు చెల్లిస్తామన్నారు. వరి పండించే రైతులకు భరోసా కల్పించే విషయంలో సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ ప్రభుత్వం ఇస్తుందన్నారు.

### 22 వేల కోట్ల తో 2 లక్షల లోపు రుణ మాఫీ చేశాం....

దేశంలోనే ఎక్కడ లేని విధంగా 25 లక్షల 65 వేల మంది రైతులకు 22 వేల కోట్ల నిధులతో 2 లక్షల లోపు రుణమాఫీ చేశామని మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా రైతు భరోసా విషయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమిటీ పర్యటించి రైతుల నుండి అభిప్రాయాలు సేకరించామని పేర్కొన్నారు.




జనవరి 26 నుండి కొత్త రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తామని మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

### వరంగల్ ప్రాముఖ్యతను గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి...

ఇందిరమ్మ రాజ్యం ఏర్పడిన తరువాత వరంగల్ ప్రాముఖ్యతను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి హైదరాబాద్ తో సమానంగా పాత వరంగల్ ను అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన అని మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. దానికి అనుగుణంగా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే సీఎం రెండు పర్యాయాలు వరంగల్ పట్టణానికి వచ్చారని చెప్పారు. మొదటి సారి పర్యటన సందర్భంగా చేయాల్సిన అభివృద్ధి పై స్థానిక ప్రజా ప్రతినిధులతో చర్చించి అభిప్రాయాలను తీసు కొని ఎయిర్ పోర్ట్ , వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజి , ఇన్నర్, అవుట్ రింగ్ రోడ్డు , కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇన్ చార్జ్ మంత్రిగా తనకు బాధ్యతలు అప్పగించా రని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రెండో పర్యాయం వచ్చినప్పుడు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని , 6వేల కు పైగా వరదలాగా నిధులు మంజూరు చేశారని గుర్తు చేశారు.

### 2041 మాస్టర్ ప్లాన్ మంజూరు...

2041 మాస్టర్ ప్లాన్ మంజూరు చేయడం జరిగిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. భద్రకాళి చెరువు పూడికతీత, వివిధ అభివృద్ధి , మౌళిక వసతుల కల్పన కు టెండర్లు పిలిచామని చెప్పారు. హైదరాబాద్ లో లాగా వరంగల్ కూడా కొన్ని ఎలక్ట్రి కల్ బస్సులు లాంచనంగా ప్రారంభించుకున్నామని తెలిపారు.

సంక్రాంతి లోపు రెండో విడతలో మరి కొన్ని ఎలక్ట్రికల్ బస్సులు ఇవ్వబోతున్నట్లు చెప్పారు. దేశంలో టిజి ఆర్టిసిని మోడల్ గా తీర్చిదిద్దే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆ శాఖ ను మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుకు తీసుకెళ్లుతున్నారని మంత్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సమావేశంలో ఎంపి డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, యశస్విని రెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు, దొంతి మాధవ రెడ్డి, కేఆర్ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రాష్ట్ర ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్యశారదాదేవి, పి. ప్రావిణ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో ఆర్టీసీని అభివృద్ధిలో తెచ్చాం

మొదటి పేజీ తరువాయి..

పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పర్యావరణ అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తదితరులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్టీసీని దండగగా మార్చే ప్రయత్నం చేసిందని కానీ తమ ప్రభుత్వం ఆర్టీసీని పండగ వాతావరణం లోకి తీసుక వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కారుణ్య నియామకాలను చేపట్టిందన్నారు. కొత్తగా 3000 మందిని నియామకాల ద్వారా ఆర్టీసీ లో ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా 1000 బస్సులను కొనుగోలు చేసిందని పేర్కొ న్నారు. పర్యావరణహిత మైన ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసిందన్నారు. తొలి దశలో ఎలక్ట్రిక్ బస్సులను జిల్లా కేంద్రాల నుండి హైదరాబాద్ కు నడిపి స్తుందన్నారు. హనుమకొండ జిల్లాకు 112 ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వం కేటాయించిందని, మొదటి విడతలో 50 బస్సులను వరంగల్ రీజియన్ కు కేటాయించిందన్నారు. సంక్రాంతి పండుగకు మరో 30 బస్సులను ప్రభుత్వం కేటాయించనుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటివరకు 127 కోట్ల మంది మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా ప్రయాణించినట్లు చెప్పారు. దీనివల్ల



4,500 కోట్ల రూపాయలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందన్నారు. జిల్లాలో ఎలక్ట్రికల్ బస్సుల నిర్వహణ నిమిత్తం చార్జింగ్ స్టేషనులకు 10 కోట్ల రూపా యలను ఖర్చు చేయనుందని తెలిపారు. ఆర్టీసీని గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేయగా ఇందిరమ్మ ప్రభుత్వం ప్రగతి పథంలోకి తీసుకు వెళ్లేందు కు కృషి చేస్తుందన్నారు. భవిష్యత్తులో ఆర్టీసీకి మరిన్ని మంచి రోజులు రాను న్నాయి అన్నారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల



శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆర్టీసీని గత ప్రభుత్వం ప్రైవేట్ పరం చేసేందుకు ప్రయత్నించిందని పేర్కొన్నారు. తప్పని పరిస్థితుల్లో అప్పటి ప్రభుత్వం యూటర్న్ తీసుకుందన్నారు. సంక్రాంతి నాటికి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ఇచ్చిన వాగ్దానాలతో పాటు ప్రజల సంక్షేమం అభివృద్ధి దృష్ట్యా అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. హాస్టల్స్ విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలను ప్రభుత్వం అంది స్తుందన్నారు. ఆర్టీసీని దండగ అని గత ప్రభుత్వం అంటే, తమ ప్రభుత్వం పండగగా మార్చిందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్సు అందిస్తుందన్నారు. ప్రతి సంవత్సరం నాలుగు లక్షల ఇళ్లను కట్టిస్తామన్నారు. మొత్తం 20 లక్షల ఇళ్లను తమ ప్రభుత్వం కట్టించేందుకు కృషి చేస్తామన్నారు. గత ప్రభుత్వం కట్టకుండా అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ధరణిని ప్రక్షాళన చేసి రెవెన్యూలో కొత్త చట్టాన్ని తీసుక వచ్చామని చెప్పారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దాన ప్రకారం రైతు భరోసా ఇస్తామని , పేదోడి అవసరాలను గుర్తించి వారి అవసరాలను నెరవేరుస్తామన్నారు. సాగు చేసే వ్యవసాయ భూమికి రైతు భరోసాను అందజేస్తామన్నారు. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ



శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత బస్సు సౌకర్యాన్ని కోట్లాదిమంది మహిళలు సద్వినియోగం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. వైద్య సేవల నిమిత్తం హైదరాబాద్ మహానగరానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా వెళ్లి వస్తున్నారని అన్నారు. పుణ్య క్షేత్రాలను కూడా మహిళలు ఉచితంగా దర్శించుకోగలుగు తున్నారని పేర్కొన్నారు. ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఉండడంతో గతంలో కంటే దేవాలయాల ఆదాయం మరింత పెరిగిందన్నారు. రాష్ట్రంలోని కోట్లాది మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ఉపయోగపడుతుండగా ప్రభుత్వమే ఆ ఖర్చును భరిస్తుందన్నారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఆర్టీసీ బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. వరంగల్ నగరానికి మంచి రోజులు వచ్చాయని పేర్కొన్నారు. ప్రభుత్వం నగరాభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 125 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారని అన్నారు. ఈ పథకం ద్వారా మహిళల్లో సామాజిక అభ్యున్నతి కలిగిందన్నారు. హనుమకొండ జిల్లా కేంద్రం నుండి 112 ఎలక్ట్రికల్ బస్సులు నడవనున్నాయని పేర్కొన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ వర్ధన్నపేట నుండి ఎలక్ట్రికల్ బస్సులను నడపాలని సూచించారు. ఎలక్ట్రిక్ బస్సులను ప్రారంభించిన అనంతరం బస్సులో హనుమకొండ అశోక కూడలి సమీపంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ కు బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద, ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## మేడారం మహా జాతరలో ఆదివాసి నాయకపోడు ఆరాధ్య దైవం

# శ్రీ లక్ష్మీ దేవర్లకు విడిది సత్రాన్ని ఏర్పాటు చేయాలి



### ఆదివాసి నాయకపోడు ములుగు జిల్లా అధ్యక్షులు కొత్త సురేందర్

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 7 (మేజర్ న్యూస్): మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల మహా జాతరలో ఆదివాసి నాయకపోడు ఆరాధ్య దైవమైన శ్రీ లక్ష్మీ దేవర్లకు విడిది సత్రం ఏర్పాటు చేయాలని ఆదివాసి నాయకపోడు నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఆదివాసి నాయకపోడు ములుగు జిల్లా కొత్త సురేందర్ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆదివాసీ నాయకపోడ్ ములుగు జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన మహా జాతర శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసి నాయకపోడ్ ల ఆరాధ్య దైవం శ్రీ లక్ష్మీ దేవర్లు మహా జాతరకు రావడం



జరుగుతుందని అన్నారు. ఈ మహా జాతరలో ఆదివాసి నాయక పోడుల ఆరాధ్యదైవం లక్ష్మీ దేవర్లకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 150 లక్ష్మీదేవరులు జంపన్న వాగులో లక్ష్మీ దేవర్లకు స్థానం చేసిన అనంతరం సమ్మక్క సారలమ్మను దర్శించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోనే భాగంగా లక్ష్మీదేవి వాళ్ళు పూనకం అనంతరం లక్ష్మీ దేవర్లను చెట్టుకు పుట్టకు పెట్టడం జరుగుతున్నది మా లక్ష్మీ దేవర్లకు తొక్కు ళ్ళు చేయడం వల్ల నాయకపోడ్ పూజారులకు, నాయకుడు జాతికి అరిష్టంగా జరుగుతున్నందువలన శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో లక్ష్మీ దేవర్ల విడది సత్రాన్ని ఏర్పాటు చేసి ఆ సత్రంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న లక్ష్మీ దేవర్లు ఆ సత్రంలో విడిది విడిచి అమ్మవార్లను దర్శించుకున్నట్లయితే మా నాయకపోడ్ జాతి వ్యవస్థకు అందరికీ ఆయురా రోగ్యాలు భోగభాగ్యాలు ఉంటామని అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ త్వరగా చొరవ తీసుకొని మినీ మేడారం మహా జాతరకు లక్ష్మీ దేవర్ల విడిది సత్రాన్ని ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆదివాసి నాయకపోడు కులస్తులకు అందించాలని తమరుని కోరడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకుడు జిల్లా నాయకులు కొత్త సదయ్య, ఆకుల మొగిలి, ఆకుల రాజు, కొత్త లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ఐగా భాధ్యతలు స్వీకరించిన రాజ్ కుమార్

### మర్యాదపూర్వకంగా కలిసిన బీఎస్పీ నాయకులు

### ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించాలి

### బహుజన్ సమాజ్ పార్టీ వాజేడు మండల కమిటి



వాజేడు జనవరి 6 మేజర్ న్యూస్ సూర్య: మండల పోలీస్ స్టేషన్ ఎస్సై భాధ్యతలు స్వీకరించిన రాజ్ కుమార్ బహుజన్ సమాజ్ పార్టీ మండల ఇన్చార్జి కుమ్మరి రాంబాబు ఆధ్వర్యం లో పార్టీ నాయకత్వం మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్చార్జి భద్రాచలం అసెంబ్లీ అదనపు ఇన్చార్జి తడికల శివకుమార్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో బాధ్యతలు చేయడానికి మా వాజేడు ప్రాంతానికి వచ్చినందుకు యంతో సంతోషంగా ఉందని అన్నారు. శాంతిభద్రతలను కాపాడే విషయంలో బహుజన సమాజ్ పార్టీ పోలీస్ వారికి సంపూర్ణ సహకారం ఉంటుందని తెలిపారు .ప్రతి గ్రామంలో భారత రాజ్యాంగంలోని చట్టాల గురించి ప్రతి పౌరుడికి తెలియజెప్పాలని మరియు యుక్త వయసున్న విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని నిప్పేందుకు , క్రమశిక్షణ పెంచేందుకు ప్రత్యేక నిపుణులతో అవగాహన సదస్సుని ఏర్పాటు చేయాలని కోరారు. భారత రాజ్యాంగమే శిరోధార్యంగా బహుజన సమాజ్ పార్టీ పనిచేస్తుందని కాబట్టి భారత రాజ్యాంగ రక్షణ బహుజన సమాజ్ పార్టీ బాధ్యత అని అన్నారు. అనంతరం పార్టీ ఆధ్వర్యంలో ఎస్సై ఎన్ రాజకుమార్ గారిని గౌరవార్థకంగా శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు కొండ చరణ్, పార్టీ నాయకులు జాడి ప్రభాకర్ సాధన పల్లి మోహన్ రావు, కెమెరా సంజీవరావు శ్యామల సంజీవరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా తగ్గింపుపై బిఆర్ఎస్ నిరసన

చిట్యాల, జనవరి 6 మేజర్ న్యూస్: ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరానికి రైతు భరోసా 15 వేలు ఇస్తామని చెప్పి ఎకరానికి 12, వేలు ప్రకటించడానికి నిరసిస్తూ సోమవారం మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్ మాట్లాడుతూ రైతు భరోసాతో కాంగ్రెస్ నైజం మరోమారు రుజువైందని15 వేలు చెప్పి 12 వేలు ఇస్తామనడం రైతులను దగా చేసిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ముక్కు నేలకు రాకాలన్నారు. ఎన్నికల సభలో మాట ఇచ్చి నేడు మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, నేతలు, రాహుల్, రేవంత్ తో సహా అందరు తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు బంధు బకాయి లతో సహా ఎకరానికి 15 వేలు ఇచ్చే వరకు ఆందోళన కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, నాయకులు ఏరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్ రావు, బుర్ర శ్రీధర్, పిట్ట సురేష్ బాబు, చింతల రమేష్, పెరుమాండ్ల రవీందర్, పాండ్రాల వీరాస్వామి, భైరం భద్రయ్య, చిలుముల రమణ చారి, దామెర రాజు, ఏలేటి రాజు, వేణువంక శ్రీదేవి, చిదిరాల సరోజన, తోట్ల ఐలయ్య, నోముల



నాగరాజు, కొల్లూరి మొగిలి, కాట్రేవుల కుమార్, మెడిపెల్లి శ్రీనివాస్, తాటిపెల్లి శ్రీనివాస్, ఎరుకొండ రఘు, కోడెల రాయమల్లు, నల్ల దేవేందర్ రెడ్డి, గుండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేజ్ బోర్డ్ మెంబర్ గా చంద్ర ప్రకాష్ ప్రమాణస్వీకారం

## శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

శాయంపేట, జనవరి 6, ( సూర్య న్యూస్ ): రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరి బోర్డు మెంబర్ గా మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్ సోమవారం హైదరాబాదులో ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారం అనంతరం చంద్ర ప్రకాష్ ను చేనేత వస్త్రంతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ చేశారు. అనంతరం బుచ్చిరెడ్డి మాట్లాడుతూ కార్మికుల సంక్షేమానికి పాటుపడాలని, వారికి అండగా ఉండాలని చంద్ర ప్రకాష్ ను కోరారు. అలాగే చంద్రప్రకాష్ నియామకానికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి రవీందర్, డైరెక్టర్ శానం కుమారస్వామి, నాయకులు పోలపల్లి శ్రీనివాస్ రెడ్డి, రఘుపతి రెడ్డి,అబ్బు ప్రకాశ్ రెడ్డి,చిందం రవి, వైనాల కుమారస్వామి, కందగట్ల రవి,



దుబాసి కృష్ణమూర్తి, మారపల్లి కట్టయ్య, రాజేందర్, వరదరాజు, మార్కండేయ, వీరన్న, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# తెర పైకి గిరిపురం మండలం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 6, మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గిరిపురం ను నూతన మండలంగా ఏర్పాటు చేసే చర్చ మళ్లీ మొదలైంది. కాంగ్రెస్ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి చక్రం తిప్పుతున్నారు. ఆదివారం గిరిపురం మండల ఏర్పాటు కోరుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు లకు వినతిపత్రం అందచేశారు. మరిపెడ మండలం లో 38 గ్రామపంచాయతీ లతో గిరిపురం మండల ఏర్పాటుకు అన్ని అర్హతలున్న గత పాలకుల నాంచుడి ధోరణితో మండల ఏర్పాటుకు జాప్యం జరిగిందన్నారు.గత ప్రభుత్వ హయం లో నూతనంగా ఏర్పడిన మండలాలను ప్రజా పరిషతలుగా గుర్తిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తాజాగా జీవో జారీ చేసింది. స్థానిక ఎన్నికలకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలోనే మండలాలుగా ఏర్పాటైన వాటిని ప్రజా పరిషతలుగా గుర్తించాల్సి వచ్చింది. కేవలం కొత్త మండలాలను ఏర్పరిచిన గత ప్రభుత్వం వాటికి ప్రజా పరిషతుల హోదా ఇవ్వలేదు. ప్రజా పరిషతలుగా గుర్తిస్తేనే ఆయా మండలాలకు ఎంపీటీసీలు, జడ్పీటీసీల స్థానాల కేటాయింపు రిజర్వేషన్లు చేయాల్సి ఉంది. దీంతో ప్రభుత్వం జారీ చేసిన తాజా జీవోతో గిరిపురం నూతన మండల ఏర్పాటు చర్చ మళ్లీ పురుడు పోసుకుంటోంది.త్వరలో స్థానిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యం లో గిరిపురం ను నూతన మండలంగా ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత, ఏర్పాటు చేస్తే చేకూరే ప్రయోజనాలపై కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, గృహ, పౌర సంబంధం శాఖ రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,ఎంపి బలరాం నాయక్, ఎమ్మెల్యే రాంచందర్ నాయక్ లతో చర్చించగా వారు సానుకూలంగా స్పందించినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

**గిరిపురం మండల ఏర్పాటు కు ప్రాధాన్యత కలిపిస్తా మంత్రి పొంగులేటి**

గిరిపురం మండల ఏర్పాటు కు ప్రాధాన్యత కలిపిస్తానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు,మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా రాంచంద్రు నాయక్ లు అన్నారు.గత పాలకులు స్వార్థ ప్రయజానాలతో మండల ఏర్పాటు కు సహకరించలేదని జనాభా నిస్పాత్తి ప్రకారం మండలం ఏర్పాటు కోసం



సీఎం దృష్టి కి తీసుకోని వెళ్లి ప్రాధాన్యత కల్పిస్తానని మంత్రి తెలిపారు.

**జయాపజయాలను శాసిస్తుకనికట్టు రాజకీయాలకు వేదిక కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి**



ప్రతి ఎలక్షన్ లో రాజకీయ నాయకుల జయపజయాలను శాసిస్తు కనికట్టు రాజకీయ లకు వేదిక రోడ్డు అవతల గ్రామాలు వేదికగా ఉన్నాయని కాంగ్రెస్ రాష్ట్రా నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఎన్నికలలో నియోజకవర్గంలో అభ్యర్థుల జయాపజయాలను శాసించే కనికట్టు రాజకీయాలు రోడ్డు అవుతల గ్రామాలు వేదిక అ వుతుందని అయన అన్నారు.మరిపెడ మండలం లో రోడ్డు అవతల గ్రామాలల్లో ఎంతో మంది సీనియర్ అనుభవం గల నాయకులు ఉన్న ఒక్కసారి కూడా ఎంపిపి పదవి రాలేదని,వైస్ చైర్మన్ పదవులే అనుభవించారని తెలిపారు.2



## మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

**ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



గోవిందరావుపేట, జనవరి 6 (మేజర్ న్యూస్ సూర్య): జిల్లా గ్రామీణాభివృద్ధి - ఈజీ ఎంఎం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా నేపథ్యంలో సోమవారం పీఎస్ఆర్ గార్డెన్స్ చల్వాయి లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సోమవారం పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రత్యేకమైన డైరెక్ట్ ప్లేస్మెంట్ ఇచ్చే కంపెనీలకు, ప్రత్యేకమైన స్టాల్స్ ను ఏర్పాటు చేసి, 30 శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించే స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నామని తెలుపుతూ జాబ్ మేళాకు వచ్చే యువతకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తూ, వచ్చిన యువతకు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. నేడు నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీ లలో ఉద్యోగం పొందే విధంగా, మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ సంపత్ రావు, డిపిఎం ఏ సతీష్ , ఏపీఎండి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ



కాటారం, జనవరి 06, మేజర్ సూర్య న్యూస్: డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ 2025 క్యాలెండర్ , డైరీ ను కాటారం ఎంఈఓ శ్రీదేవి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ విద్య వ్యవస్థలోని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పేర్కొన్నారు. విద్య రంగానికి 30% బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాజేశం, జిల్లా అధ్యక్షులు రమణారెడ్డి, సంఘం బాధ్యులు లక్ష్మణ్ నాయక్, హట్కర్ సమ్మయ్య, రాజు నాయక్, రాజయ్య, నాగరాజు, బోజ్య నాయక్, విజయలక్ష్మి, కవిత, రజిత, సుజాత తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలను చెల్లించాలి



**మండల అధ్యక్షుడు బండారి రాములు**

**ఎంపీడీవోకి వినతి పత్రం అందజేసిన జిపిసిబ్బంది**

నెల్లికుదురు జనవరి 6 మేజర్ న్యూస్(సూర్య) : రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గ్రామపంచాయతీ సిబ్బంది వేతనాలను చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులుబండారి రాములు అన్నారు .సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో బాలరాజుకు,ఎంపీఓ పద్మకువేరువేరుగా గ్రామపంచాయతీ సిబ్బంది వినతిపత్రాన్ని అందజేశారు.అనంతరం మండల అధ్యక్షులు మాట్లాడుతూగత పది నెలల నుంచి వేతనాలు రాకుండా కుటుంబ పోషణ భారంగా మారిందని, కష్టపడి పని చేస్తూ వేతనం రాక అప్పులు చేస్తూ జీవించాల్సి వస్తుందని ఆవేదనవ్యక్తపరిచారు.ఇప్పటికైనా ప్రభుత్వస్పందించిబకాయి వేతనాల ను చెల్లించి,ప్రభుత్వ బడ్జెట్ నుండి ప్రతినెల మా ఖాతాలో జమచేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులుదుబ్బార్లసాయిలు,మండల ప్రధాన కార్యదర్శిగుగులోతు సునీల్,ఉపాధ్యక్షులు శివర్ల పిచ్చయ్య,సహాయ కార్యదర్శులు నల్లబెల్లి రవి,నాలం వెంకన్నకార్యవర్గ సభ్యులు ఉడుత యాకాలు, రామగిరిఉప్పలయ్య,మట్ట అశోక్ రెడ్డి,మయ్య రాము తదితరులు ఉన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 6,మేజర్ న్యూస్ (సూర్య ): ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యలపై ప్రజలు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని,





లేనిపక్షంలో సంబంధిత శాఖల వారికి పంపి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఈ సోమవారం వివిధ సమస్యలపై ఈ క్రింది విధంగా కొంతమంది దరఖాస్తు చేసుకున్నారు. గూడూరు మండలం, చిన్నఎల్లపురం గ్రామంకు చెందిన కొల్లూరి, మల్లయ్య, తుమ్మల మకయ్య,లు గతంలో ప్రభుత్వం నుండి మంజూరు అయి ఇల్లు నిర్మించుకున్నాను అందుకు సం బంధించిన బిల్లు మంజూరు చేయవలసిందిగా దరఖాస్తు చేసుకున్నారు. తొర్రూరు మండలం, వెంకటాపురం గ్రామంకు చెందిన మందుల సుగు ణమ్మ, తనకు ఇందిరమ్మ ఇల్లు, ఉచిత గ్యాస్ కలెక్షన్ మంజూరు చేయవల సిందిగా దరఖాస్తు చేసుకున్నారు.మహబూబాబాద్ మండలం,కంబాలపల్లి



గ్రామానికి చెందిన నీలం కృష్ణవేణి, దాసరి సోమలక్ష్మి, ఎర్రమ్మ, కమటం పద్మ, తదితరులు తమకు ఆన్లైన్ దరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని దరకస్తులు తీసుకోవాలి కోరారు, ఇలా మొత్తం (99) ధరకాస్తు వచ్చాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ పిడి మధుసూదన రాజు, జడ్పీ సీఈఓ పురుషోత్తం, బీసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహ స్వామి, సిపివో సుబ్బారావు, డీహెచ్ఓ మరియన్న, గ్రాండ్ వాటర్ అధికారి వేముల సురేష్, డిఎఓ విజయ నిర్మల, అన్నీ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలణ అధికారి పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళు శిల్ప సంపదను భావితరాలకు అందించాలి

**కోటగుళ్ళు, గణపసముద్రం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి**

**నెలాఖరులోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలి**

**పర్యాటకులను ఆకర్షించే విధంగా తీర్చిదిద్దాలి**

**పర్యాటక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**సాస్కి పథకంలో చేపట్టే పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ,**

**కార్యదర్శి పురావస్తు శాఖ డైరెక్టర్ స్మితా సబర్వాల్**

**కోటగుళ్ళు, గణపసముద్రం సందర్శన**

**అభివృద్ధి ప్రణాళికలపై అధికారులను**

**అడిగి తెలుసుకున్న స్మిత సబర్వాల్**

గణపురం/ గణపురం రూరల్ జనవరి 06 మేజర్ న్యూస్ సూర్య: కోటగుళ్ళు శిల్ప సంపదను భావితరాలకు అందించాలని జిల్లాలో ముఖ్య పర్యాటక ప్రాంతాలైన కోటగుళ్ళు గణప సముద్రం సరస్సు అభివృద్ధికి ప్రణాళికను సిద్ధం చేయాలని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ, కార్యదర్శి పురావస్తు శాఖ డైరెక్టర్ స్మిత సబర్వాల్ అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా పక్షాన ఆమెకు ఘన స్వాగతం పలికి మొక్కను అందజేశారు.సోమవారం ఆమె పర్యటకశాఖ ఎండి ప్రకాష్ రెడ్డి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటకశాఖ, పురావస్తు శాఖ అధికారులతో కలిసి కోటగుళ్లను మొదట సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను పరిశీలించారు. ఆలయ విశిష్టత ఆలయానికి సంబంధించిన భూముల వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సాస్కి పథకంలో కోట గుళ్లు గణప సముద్రం సరస్సు చేర్చడం జరిగిందని అందుకు కేటాయించిన నిధులతో త్వరితగతిన పనులు చేపట్టి పర్యాటకులకు అందుబాటులోకి తేవాలన్నారు. మంజూరైన నిధులతో చేపట్టే పనులకు ప్రణాళికలు సిద్ధం చేసి తమకు తెలపాలన్నారు. కొటగుళ్ళు గణపసముద్రం అభివృద్ధి కోసం తయారుచేసిన నమూనాలను



అధికారులు ఆమెకు చూపించి వివరించారు. ఈ సందర్భంగా కోటగుళ్ల ఆలయం పక్షాన ఆలయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు ఆమెను ఘనంగా సన్మానించి ఆలయ చిత్రపటాన్ని కలెక్టర్ చేతుల మీదుగా బహుకరించారు. అనంతరం అధికారులతో కలిసి గణప సముద్రం సరస్సు కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా కట్టపై నిర్మించే రోడ్డు, కాటేజీలు బోటింగ్ తోపాటు సాస్కీ పథకంలో చేపట్టే పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ లక్ష్మి పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ జనరల్ మేనేజర్, ప్రాజెక్టు కన్సల్టెంట్స్ సత్యనారాయణమూర్తి క్షేత్ర కన్సల్టెన్సీ, కేంద్ర పురావస్తు శాఖ అధికారులు డాక్టర్ హెచ్ ఆర్ దేశాయ్, డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, డాక్టర్ రోహిణి పాండే, అసిస్టెంట్ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్, ఎం నవీన్ కుమార్వరంగల్ సబ్ సర్కిల్ ఇంచార్జి, డైరెక్టర్ హెరిటేజ్ తెలంగాణ, రాములు నాయక్, డిప్యూటీ డైరెక్టర్ మల్లు నాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ వరంగల్ నర్సింగ్, అసిస్టెంట్ డైరెక్టర్ (ఇంజనీరింగ్), ఆర్డీఓ వెంకటేష్ , పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ డి ఈ ధనరాజ్, పర్యాటక శాఖ తరపున డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ భూపాలపల్లి ఇరిగేషన్ ఈఈ బసవ ప్రసాద్ గౌడ్, గణపురం తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో ఎల్ భాస్కర్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, రెవిన్యూ, పంచాయితి రాజ్, ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.








# విద్యుత్ షాక్ తో కాలేజీ విద్యార్థి మృతి



నర్సంపేట, జనవరి 6, మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట శివారులో ని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలో డి ఫర్మ్ లో మొదటి సంవత్సరం చదువుతున్న కొండల వాడి అవినాష్ రెడ్డి అనే విద్యార్థి విద్యుత్ షాక్ తో మృతిచెందారు.సోమవారం సాయంత్రం 5 గంటల సమయంలో ప్రయివేటు హాస్టల్లో ఉంటున్న అవినాష్ నీ హాస్టల్ నిర్వాహకుడు మోటర్ పనిచేయటం లేదు చెక్ చెయ్యడానికి రమ్మని పిలిచినట్టు తోటి విద్యార్థులు చెపుతున్నారు. ఆక్రమంలో బోర్ మోటార్ పైపు సరి చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్ గురైన అవినాష్ నీ దగ్గరలో ఉన్న ముగ్ధుంపురం గ్రామానికి చెందిన ఆర్ ఎం పి దగ్గర కి తీసుకెళ్ళారు హాస్టల్ నిర్వాహకుడు, తోటివిద్యార్థులు అక్కడ పరిస్థితి విషమంగా ఉండడంతో నర్సంపేటలో జిల్లా ఆసుపత్రి లోని ఎమర్జెన్సీ వార్డు కి తీసుకెళ్ళారు కానీ అప్పటికే ఆ విద్యార్థి మృతి చెందినట్లు నిర్ధారించారు వైద్యులు.విద్యార్థి జయముకి కళాశాలలో బీఫార్మసీ మొదటి సంవత్సరం చదువుతున్న అవినాష్ తండ్రి ధత్త రెడ్డి,స్వస్థలం నిర్మల్ జిల్లా. మృతుడికి ముగ్గురు సోదరీమణులు.అది ప్రైవేట్ హాస్టల్ మా కాలేజీ కి సంబంధం లేదంటున్న జయముకి కళాశాల యాజమాన్యం. హాస్టల్ నిర్వాహకుడు మాత్రం అది కాలేజీ కి సంబంధించింది అని అంటున్నారు. ఏది ఏమైనా హాస్టల్ నిర్వాహకుల నిర్లక్ష్యం వల్లనే అవినాష్ మృతి మృతి చెందాడంటున్న తోటి విద్యార్థులు. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

# గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు



స్టేషన్ ఘనపూర్, జనవరి6,మేజర్ న్యూస్( సూర్య):జిల్లాలోని అన్ని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని జనగామ జిల్లా గ్రంథాలయ సంస్థల ఛైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. సోమవారం ఆయన స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్ర పరిధిలోని శివునిపల్లిలోని శాఖా గ్రంథాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని రిజిస్టర్ లను,ఆధ్యాత్మిక పుస్తకాలను,పోటీ పరీక్షల పుస్తకాలను,నవలలను ఆయన పరిశీలించారు. అనంతరం రాంబాబు మాట్లాడూతూ గత ప్రభుత్వం గ్రంథాలయాలను పట్టించుకోలేదని అన్నారు.పూర్తి స్థాయిలో పాఠకులకు సౌకర్యాలు అందించ లేదని పేర్కొన్నారు. తాను బాధ్యతలు చేపట్టిన తరువాత జిల్లా కేంద్రంలోని శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయాన్ని పాత డిఈవో ఆఫీసుకు మార్చడం జరిగిందన్నారు. అందులో పాఠకుల కోసం తన సొంత ఖర్చులతో స్టడీ ఛైర్స్, మిత్రుని సహకారంతో వాటర్ ఫిల్టర్ అందజేయడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచనల మేరకు జిల్లా సెక్రెటరీ సహకారంతో గ్రంథాలయంలో పాఠకులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని గ్రంథాలయంలోని కుర్చీలకు,బల్లలకు రంగులు వేయిస్తామని,కిటికీల తలుపులు,రూప్ లతో

**ఎమ్మెల్యే,ఎంపీల సహకారంతో నూతన భవన నిర్మాణం**

**గత ప్రభుత్వం గ్రంథాలయాలను ఏమాత్రం పట్టించుకోలేదు**

**పాఠకుల, విద్యార్థుల సంఖ్యను పెంచుటకు కృషి చేస్తా**

**జిల్లా గ్రంథాలయ సంస్థల ఛైర్మెన్ మారుజోడు రాంబాబు**



పాటు ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే చేయిస్తామన్నారు.జిల్లా కేంద్రంలోని గ్రంథాలయానికి సొంత భవనం లేదని ఆ విషయాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి దృష్టికి తీసుకుపోవడం జరిగిందని అందుకు ఆయన వెంటనే స్పందించి ఎమ్మెల్యే,ఎంపీల నిధులతో సంవత్సరంలో అధునాతనమైన భవనాన్ని నిర్మించుకోవడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.జిల్లాలో 10 శాఖ గ్రంధాలయలు ఉన్నాయనిప్రతి వారానికి ఒక దాని చొప్పున జిల్లా పరిధిలోని అన్ని గ్రంథాలయలను సందర్శించి సమస్యలున్న చోట పాఠకులకు, విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడాని కృషి చేస్తానన్నారు. పాలకుర్తిలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, జనగామలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,స్టేషన్



ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సహకారంతో జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో మెరుగైన సౌకర్యాలను ఏర్పాటు చేసి,అన్ని రకాల పుస్తకాలనుఅందుబా టులో ఉంచి పాఠకుల సంఖ్యను పెంచడానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా గ్రంథాలయాల్లో చదువుకుని ఉద్యోగం సంపాదించిన వారితో ముఖాముఖి ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కరిస్తానని చైర్మన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయసంస్థల జిల్లా కార్యదర్శి సుధీర్, జిల్లా యువజన నాయకుడు లోనే శ్రావణ్ కుమార్, జనగామ జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు తెల్లాకుల రామకృష్ణ, జిల్లా యూత్ కార్యదర్శి జానిబాబా ,నాయకులు పొన్న రాజేష్ ,వెంకట్,అటెండ కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డు అందుకున్న

### బీసీ ఉద్యమకారుడు శ్రీనివాస్

మహాదేవపూర్ జనవరి 6 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన బీసీ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, బీసీ ఉద్యమకారుడు పంత కానీ శ్రీనివాస్ కు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డున అందుకున్నారు. ఆదివారం హైదరాబాదులో నీ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ 8వ జాతీయ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధుల సమక్షంలో బహుజన సాహిత్య అకాడమీ సెలక్షన్ నేషనల్ కమిటీ చైర్మన్ నల్లరాధాకృష్ణ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ కు మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ పంత కానీ శ్రీనివాస్ బీసీ ఉద్యమంలో కీలకంగా పని చేస్తూ బీసీల హక్కుల కోసం చేస్తున్న పోరాటాన్ని, కృషిని గుర్తించి మహాత్మ









జ్యోతిబాపూలే జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందని, రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపట్టి బీసీల ఐక్యతకు, బీసీల రాజ్యాధికారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన ప్రతినిధులతోపాటు బహుజన సాహిత్య అకాడమీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఎం గౌతమ్, స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ తాటిపల్లి ఈశ్వర్, ఆంధ్ర ప్రదేశ్ బి ఎస్ ఏ అధ్యక్షుడు మట్ట ప్రభాస్ కుమార్, ప్రతినిధులు బాలయోగి, తాటికొండ ఐలయ్య, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## యువతీ, యువకులు మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**చింత క్రాంతి గోవిందరావుపేట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు**



గోవిందరావుపేట, జనవరి 6 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం సోమలగడ్డ క్రాస్ రోడ్ వద్ద పిఎస్ ఆర్ గార్డెన్స్ యందు రాష్ట్ర మంత్రి సీతక్క చొరవతో ఈజీఎంఎం ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేయనున్నారు. గోవిందరావుపేట మండలంలోని ఆసక్తి గల నిరుద్యోగ యువతీ యువకులు పదవ తరగతి, ఐటిఐ, పాల్ టెక్నిక్,ఇంటర్, డిగ్రీ, పీజీ, తదితర విద్య అర్హత గల వారు ఈ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు చింత క్రాంతి కోరారు.

## మర్రిపల్లి బోనాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



కాటారం, జనవరి 06, మేజర్ సూర్య న్యూస్: మండలంలోని మర్రిపల్లి గ్రామం లో మల్లన్న దేవుని బోనాలు వైభవంగా జరిగాయి. సోమవారం మర్రిపల్లి లో జరిగిన బోనాలలో జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామస్తులు ప్రతి సంవత్సర నిర్వహించే బోనాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ఏర్పాటు చేశారు. వైభవపేతంగా నిర్వహించిన మల్లన్న బోనాలలో కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ముదిరాజ్, తో పాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కడారి విక్రమ్, చిలువేరి మహేష్,తోట్ల శ్రీశైలం, పసుల శంకర్, కొడపర్తి బాపు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

### కాటారం మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్

కాటారం ,జనవరి 06, మేజర్ సూర్య న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని కాటారం తాజా మాజీ ఉపసర్పంచ్ నాయని శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆదర్శ క్రీడా మైదానంలో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సబ్ డివిజన్ స్థాయి క్రీడా పోటీలు ఫైనల్ కు చేరుకున్నాయి. ఈ సందర్భంగా నాయిని శ్రీనివాస్ ఫైనల్ మ్యాచ్ ని తిలకించి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాటారం మాజీ



ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ ముదిరాజ్ యువజన కాంగ్రెస్ నాయకులు కడారి విక్రం, కాటారం టౌన్ ప్రెసిడెంట్ మంత్రి నరేష్ పాల్గొన్నారు.

## రామప్ప పర్యాటక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టుల పనులు

# త్వరితగతిన పూర్తి చేయాలి



### పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సభర్వాల్

వెంకటాపూర్(రామప్ప) జనవరి 6 మెజర్ న్యూస్ సూర్య: రామప్ప పర్యటక ప్రాంత అభివృద్ధి (ప్రసాద్,సాస్కి) ప్రాజెక్టుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సభర్వాల్ అన్నారు. సోమవారం ములుగు జిల్లా పర్యటనలో భాగంగా వెంకటాపూర్ మండలం పాలంపేటలోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్ హెరిటేజ్ సైట్ రామప్ప దేవాలయాన్ని పర్యాటక సాంస్కృతిక యువజనుల ఆర్కియాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మితా సభర్వాల్ చేరుకోగా జిల్లా కలెక్టర్ దివాకర పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు.ఈ సందర్భం గా రామప్ప దేవాలయం పరిధిలో జరగుతున్న ప్రసాద్,సాస్కి ప్రాజెక్టుల పనుల గురించి కలెక్టర్ వివరించారు. రామప్ప దేవాలయానికి విచ్చేసిన పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సభర్వాల్ కు దేవాలయ వేదపండితులు సంప్రదాయాల వాయిద్యాల నడుమ పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితులు ఆలయ మండపంలో పట్టు వస్త్రాలతో సత్కరించి ఆశీర్వచనం,తీర్థ ప్రసాదా లను అందించారు.అనంతరం ప్రసాద్ స్కీం ద్వారా నిర్మిస్తున్న షాపింగ్ కాంప్లెక్స్ పార్కింగ్, ఇంటర్ప్రెటేషన్ సెంటర్ పనులను పర్యవేక్షించి,రామప్ప హరిత కాటేజీలను సందర్శించారు.ఈ సందర్భంగా పర్యాటక సాంస్కృతిక శాఖ సెక్రెటరీ స్మితా సభర్వాల్ మాట్లాడుతూ.. యునెస్కో వరల్ హెరిటేజ్





రామప్ప టెంపుల్ ఏరియా డెవలప్మెంట్ లో భాగంగా గత సంవత్సరం 60 కోట్లు ప్రసాద్ స్కీమ్ లో మంజూరైన పనులు,ఈ సంవత్సరం సాస్కి స్కీం ద్వారా 73 కోట్ల నిధులు మంజూరైన సందర్భంలో రామప్ప పరిసర ప్రాంతాల్లో పర్యాటకులకు ఏ విధమైన ఫెసిలిటీస్ ఉంటే ఎక్కువ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాట్లు ఉండాలని సలహాలు సూచనలు చేశారు.కాంట్రాక్టర్స్ చాలాబాగా పని చేస్తున్నారని అనుకన్న టైంలో పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని సూచించారు. రామప్ప టెంపుల్ లో సౌండ్ అండ్ లైట్ షో గురించి ఆర్కే లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో చర్చించి ఏవిధంగా లైట్ అండ్ సౌండ్ షో ఏర్పాటు చేయాలో ఎప్పటివరకు చేస్తారనే విషయాలను చర్చించారు.అదేవిధంగా టెంపుల్ లోని కళ్యాణ మండపం పనులను పరిశీలించారు. తొందరగా కళ్యాణ మండపం పనులు పూర్తిచేసి పర్యాటకులకు అందుబాటులో ఉండే విధంగా ఉండాలని కోరారు. వచ్చిన పర్యాటకులకు ఇక్కడ ఒక ఖాళీ ప్లేస్ ఉన్నదని భావం రాకుండా తొందరగా ఆ కళ్యాణమండపాన్ని పునరుద్ధరించాలని ఏఎస్ఐ అధికారులను సూచించారు.టెంపుల్ పరిసరాలలో ల్యాండ్ గురించి టూరిజంకు ఏ విధమైన లాండ్స్ ఇచ్చారు.ఎన్ని ఎకరాలు ఇచ్చారు.ఏ విధమైన డెవలప్మెంట్ చేయబోతున్నారు అనే వాటి గురించి కలెక్టర్ తో చర్చించారు. ఈ సందర్భంగా రామప్ప దేవాలయంకు వచ్చిన పర్యాటకులను స్మితా సభర్వాల్ అడిగి మీరు దేనికి వచ్చారు.వచ్చి ఏం నేర్చుకున్నారు.ఇక్కడ ఎంతసేపు ఉంటున్నారు. ఇక్కడ నుండి ఎక్కడికి వెళ్తారు.ఇక్కడ ఇంకాఏమైన వసతులు అవసరం ఉన్నాయని పర్యాటకులను అడిగి తెలుసుకున్నారు. తద్వారా పర్యాటకుల ఆలోచన మేరకు ఏవిధంగా ఇక్కడ పర్యాటకులకు ఏర్పాట్లు,సౌకర్యాలు చేయాలో టూరిజం ఎండి, కలెక్టర్ సూచనలు చేశారు.అక్కడి నుండి రామప్ప టెంపుల్ కి వెళ్లే దారిలో తూర్పు ద్వారానికి వెళ్తున్న క్రమంలో ఉన్న రోడ్లను వెడల్పు చేయాలని సంబంధిత అధికారులను సూచించారు. రామప్ప విశిష్టతను హెరిటేజ్ ప్రతిబింబించే విధంగా ఎంట్రెన్స్ గేటు,సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని టూరిజం ఎండికి సూచించారు.ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ తెలంగాణ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, తెలంగాణ ప్రభుత్వం హెరిటేజ్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ లక్ష్మి,పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ జనరల్ మేనేజర్, ప్రాజెక్టు కన్సల్టెంట్స్ సత్య నారాయణ మూర్తి,క్షేత్ర కన్సల్టెన్సీ,కేంద్ర పురావస్తు శాఖ అధికారులు డాక్టర్ హెచ్ఆర్ దేశాయ్,డిప్యూటీ సూపరింటెండింగ్ ఆర్కియాలజిస్ట్,డాక్టర్ రోహిణి పాండే,అసిస్టెంట్ సూపరిండింగ్ ఆర్కియాలజిస్ట్,ఎం.నవీన్ కుమార్ వరంగల్ సబ్ సర్కిల్ ఇంచార్జి,డైరెక్టర్ హెరిటేజ్ తెలంగాణ,రాములు నాయక్, డిప్యూటీ డైరెక్టర్ మల్లునాయక్, అసిస్టెంట్ డైరెక్టర్ వరంగల్ నర్సింగ్,అసిస్టెంట్ డైరెక్టర్ (ఇంజనీరింగ్),ఆర్డీఓ వెంకటేష్ , పర్యాటక అభివృద్ధి సంస్థ ఇంజనీర్స్ డిఈ ధనరాజ్, పర్యాటకశాఖ తరపున డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, రెవిన్యూ,పంచాయితి రాజ్, ఇర్రిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏసీబీ దాడుల్లో తొర్రూర్ సిఐ అరెస్ట్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,డిసెంబర్ 6,మేజర్ న్యూస్ (సూర్య ):రేషన్ బియ్యం పాత కేసులో తొర్రూరు సిఐ డబ్బులు తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ పరిధిలో చోటు చేసుకుంది. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా విధులు నిర్వహిస్తున్న కర్రీ జగదీష్ అవినీతి ఆరోపణలతో ఏసీబీకి చిక్కారు.ధంతలపల్లి మండలంలో అక్టోబర్ 2న రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకొని ఎఫ్ఐఆర్ బుక్ చేసి సీజ్ చేశారు.అయితే, సీజ్ చేసిన లారీని విడిచిపెట్టేందుకు సీఐ జగదీష్,బియ్యం వ్యాపారితో మొత్తం 5 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.అయిన వ్యాపారి రెండు లక్షలు అందజేయగా, మిగతా రెండు లక్షల కోసం సీఐ కర్రీ జగదీష్ మరోసారి డిమాండ్ చేశారు. దీంతో విసుగు చెందిన బియ్యం వ్యాపారి తన వద్ద ఉన్న ఫోన్ రికార్డింగ్ ఆధారంగా ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. ఫిర్యాదు నేపథ్యంలో ఏసీబీ అధికారులు సోమవారం తొర్రూరు పోలీస్ స్టేషన్లో సీఐ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. సీఐ జగదీష్ అవినీతి ఆరోపణలు నిర్ధారించుకున్న ఏసీబీ అధికారులు సిఐ కర్రీ జగదీష్ పై కేసు నమోదు చేసి, వరంగల్ ఏసీబీ కార్యాలయానికి తరలించారు.

**సిఐ జగదీష్ ను అదుపులోకి తీసుకున్నాము....**

**సాంబయ్య ఏసీబీ డిఎస్పి వరంగల్..**

తొర్రూరు పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐగా విధులు నిర్వహిస్తున్న కర్రీ జగదీష్ అక్టోబర్ 2 న రేషన్ బియ్యం లారీనీ పట్టుకోగ..అట్టి లారీపై ఎఫ్ఆర్ బుక్ చేసి కేసు నమోదు చేసారు. అత్తిలారని విడిపించడానికి బియ్యం వ్యాపారి నుండి 5 లక్షలు డిమాండ్ చేస్తూ అక్టోబర్ 2,3,4, తేదీలలో 2 లక్షల రూపాయలు తీసుకున్నట్లు వీడియో మరియు ఆడియో ల రూపంలో నిర్ధారణ చేయడం జరిగింది. అదేవిధంగా మిగతా డబ్బులు డిమాండ్ చేస్తూ విసిగిస్తుండగా..ఫిర్యాదుదారుడు ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన కిరణ్ కుమార్ అనే వ్యక్తి ఎసిబి




అధికారులను అక్టోబర్ 25 తేదీన ఫిర్యాదు చేయగా. అప్పటినుండి సీఐ జగదీష్ పై నిఘా ఉంచడం జరిగిందనీ ఏసిపి డిఎస్పి సాంబయ్య తెలిపారు. అదేవిధంగా మళ్ళీ ఫిర్యాదుదారున్ని డబ్బులు డిమాండ్ చేయగా సోమవారం రోజున తొరూర్ పోలీస్ స్టేషన్లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించగా, డబ్బులు తీసుకున్నారని నిర్ధారణ అవడంతో తొర్రూరు సిఐ కర్రి జగదీష్ ను అదుపులోకి తీసుకొని వరంగల్ ఏసీబీ కార్యాలయంకు తరలించాలని ఎసిబి డిఎస్పీ తెలిపారు. ఈ దాడులలో ఎసిబి సిఐలు ఎస్ రాజు,ఎల్ రాజు , మరియు ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి హామీని విస్మరిస్తూ ప్రజలను నయవంచనకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకట్రెడ్డి



నెల్లికుదురు జనవరి 6 మేజర్ న్యూస్(సూర్య): ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను విస్మరిస్తూ ప్రజలను నయవంచనకు గురిచేస్తుందికాంగ్రెస్ ప్రభుత్వం అని మండల పార్టీ అధ్యక్షుడు పరిపాటి వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోమండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలు చేపట్టారు.అనంతరం వెంకట్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల ముందుప్రతి రైతుకు రైతు భరోసా కింద 15000 అందజేస్తామని,నేడు అధికారంలోకి వచ్చాక ఎకరాకు 12000 ఇస్తామని అనిమాట మార్చి కాంగ్రెస్ ప్రభుత్వంమోసపూరిత బుద్ధిని బయటపెట్టారని అన్నారు.రైతాంగానికి సంఘీభావంగా బిఆర్ఎస్ ప్రభుత్వంఅండగా ఉండి పోరాడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి,ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్,మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు భీముడు నాయక్,మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసంరమేష్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ బొజ్జ్యా నాయక్,బిఆర్ఎస్ వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు గొట్టిముక్కుల ఆదిరెడ్డి,భూక్య శ్రీనివాస్,బిక్కు నాయక్, పులి రామచంద్రు,హెచ్ అశ్విని,భూక్య శ్రీను, నాయకులు ఆవులసాయిమల్లు, హనుమంతు, విజయ్ యాదవ్ ,మాన్సింగ్, తూళ్ళవివేక్ రమేష్, రాముతదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ అవేర్నెస్ తో ప్రాణాలను కాపాడొచ్చు

### రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

### హనుమకొండలో ట్రాఫిక్ అవేర్నెస్ చిల్డ్రన్ పార్క్ కు శంకుస్థాపన

### చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ

హనుమకొండ ప్రతినిధి, జనవరి 06, మేజర్ న్యూస్ సూర్య: ట్రాఫిక్ అవగాహన గురించి ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలని, ట్రాఫిక్ అవేర్నెస్ తో మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చునని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ అశోక కూడలి సమీపంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ట్రాఫిక్ అవగాహనపై చిల్డ్రన్ పార్కుకు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో కలిసి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ రోడ్డు భద్రత ఉత్సవాలు గతంలో వారం రోజుల పాటు మాత్రమే ఉండేవని, ఇప్పుడు నెలరోజులపాటు రోడ్డు భద్రత ఉత్సవాలను నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు రోడ్డు భద్రత పట్ల నెలరోజులపాటు పోలీస్, విద్యా, రవాణా, ఆర్ అండ్ బి, అగ్నిమాపక శాఖల సమన్వయంతో రోడ్డు భద్రత సంబంధించిన వివిధ అంశాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజు రోడ్డు ప్రమాదాల కారణంగా 20 మంది వరకు



మరణిస్తున్నారని గణాంకాలు చెబుతున్నాయని, రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు ఆయా ప్రాంతాల్లో రోడ్డు భద్రతకు సంబంధించి వివిధ అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు యూనిసెఫ్ మార్గదర్శకాల మేరకు ప్రతి ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ట్రాఫిక్ అవేర్నెస్ పార్కులను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నెలరోజులపాటు ట్రాఫిక్ అవేర్నెస్ కల్పిస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరిలో మార్పు రావాలని, లేదంటే చట్టం అమలు చేయడం ద్వారా మార్పు జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతా నియమాలను ఉల్లంఘించి నట్లయితే లైసెన్సులను రద్దు చేయడంతో పాటు కఠిన శిక్షలను అమలు చేస్తామన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వం కఠిన చట్టాలను తీసుకొస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి వాహనదారు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రతి రోజు రోడ్డు ప్రమాదాలలో 20 మంది పైచిలుకు చనిపోవడమే కాకుండా అంగవైకల్యం బారిన పడుతు న్నారని అన్నారు. ప్రతి ఒక్కరు సంపాదనపై ఆలోచనతో నిత్యం ఆరాట పడుతూ పరధ్యానం, నిర్లక్ష్య డ్రైవింగ్ తో ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా ఖమ్మం జిల్లా వైరాలో జరిగిన ఘటనను వివరిస్తూ.. ఒక తండ్రి తన ఇద్దరు పిల్లలను ద్విచక్ర వాహనంపై పాఠశాల నుండి ఇంటికి తీసుకు వెళ్తున్న క్రమంలో మొబైల్ ఫోన్ మాట్లా డుతూ ఆగి ఉన్న కారును ఢీకొట్టగా ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న తండ్రీ కొడుకు మరణించారని, వారి కూతురు ప్రమాదం కారణంగా మంచా నికే పరిమితమై తీరని విషాదం ఆ కుటుంబంలో నెలకొందని అన్నారు. రోడ్డు ప్రమాదాల బారిన ఏ ఒక్కరు కూడా పడొద్దని, రోడ్డుపై ప్రయాణిం చేటప్పుడు జాగ్రత్తగా, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ గమ్యస్థానాల కు చేరుకోవాలన్నారు. ఇంటికి వెళ్ళాక రోడ్డు భద్రత సంబంధించిన అంశాల ను కుటుంబ సభ్యులకు వివరించాలని సూచించారు. నెల రోజులపాటు రోడ్డు భద్రత నియమావళికి సంబంధించి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అధికారు లు కృషి చేయాలన్నారు. రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు చాలా బాగున్నాయని, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వాటి ద్వారా చాటి చెప్పారని అన్నారు. హెల్మెట్ ధరించడం ద్వారా రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ప్రాణాలను కాపాడుకోవచ్చునని పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం ద్వారా చాలామంది వాహనదారులు ప్రమాదాల



బారిన పడుతున్నారని తెలిపారు. ద్విచక్ర వాహనం నడిపే వారితో పాటు వెనక కూర్చున్న వారు కూడా హెల్మెట్ ధరించాలని కోరారు. ట్రిపుల్ రైడింగ్ చేయకుండా చూసుకోవాలన్నారు. ప్రమాదాల కారణంగా మరణించిన వారి కుటుంబాల్లో తీరని విషాదం అలుముకుంటుందని పేర్కొన్నారు. ప్రతి వాహనం వెనకాల రేడియం స్టిక్కర్ ను వేసుకున్నట్లయితే వెనకాల వచ్చే వాహనదారులకు ముందు వెళ్లే వాహనం కనిపిస్తుందన్నారు. రవాణా శాఖ వారు ప్రతి వాహనానికి రేడియం స్టిక్కర్ ఉండే విధంగా చూడాలన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు మన ప్రాణమే కాకుండా ఎదుటివారి ప్రాణాలను కూడా ఆలోచించి డ్రైవింగ్ చేయాలన్నారు. రవాణా, అగ్నిమాపక, పోలీస్ శాఖల వారు ఎన్ సిసి కేడేట్ల సేవలను వినియోగించుకుని రోడ్డు భద్రతకు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలకు సంబం దించిన అంశాలపై అవగాహన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతయాన్నారు. ఈ నెల రోజులు రవాణా శాఖ సహకారంతో రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామ న్నారు. అనంతరం ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తామని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద, రవాణా శాఖ కమిషనర్ సురేంద్రమోహన్, ఇతర అధికారులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై అలసత్వం తగదు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జనవరి 06, మేజర్ న్యూస్ సూర్య: ప్రజావాణికి వచ్చే దరఖాస్తులపై అలసత్వం తగదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికా రులను ఆదేశించారు.సోమవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాల యంలోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్ర మంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వివిధ సమస్యలతో వచ్చే ప్రజల నుంచి ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 57 అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల పరిష్కారం దిశగా అత్యంత ప్రాధాన్యతతో ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని అధికారులకు సూచించారు. వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. అదే విధంగా అర్జీలు పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్క రించి, పూర్తిచేయాలని సంబం దిత శాఖల అధికారులను ఆదే శించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించి, ఫిర్యాదుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వచ్చిన దరఖా స్తులను వెంటనే పరిశీలించి, పరి ష్కరించాలని ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహిం





చరాదని, పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రతి సోమవారం తప్పనిసరిగా నిర్వహించాలని, అందుకు తగ్గట్లుగా ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణిలో జనగామ, ఘనపూర్ (స్టేషన్) స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, జనగామ, ఘనపూర్ (స్టేషన్) ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, డిప్యూటీ జెడ్పీ సిఈఓ సరిత, డిడబ్ల్యూఓ ఫ్లోరెన్స్, డిఎఓ రామారావు నాయక్, సీపీఓ పాపయ్య, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, డీఆర్డీఏ వసంత, డీపీఓ స్వరూప, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 6 (మేజర్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికల్లో 100 శాతం విజయం సాధించేందుకు బీసీలు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీ నేతలు పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో సోమవారం సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గాని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాని బీసీలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించి ఎక్కువగా సీట్లు కేటాయించి బీసీల సంక్షేమానికి సహకరించాలని, ములుగు జిల్లా మొత్తంలో బీసీలను వార్డు





మెంబర్ నుండి జడ్పీటీసీ వరకు వంద శాతం గెలిపించి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి సీతక్కకి కానుకగా ఇస్తామని జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు వంగ రవి యాదవ్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ మర్రి రాజు యాదవ్, యూత్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్, నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారం సుమన్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు మామిడిశెట్టి కోటి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రఘు, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్ కుమార్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి యాసం రవికుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు, మహిళా నాయకురాలు గుంటోజు పావని, ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అభినయ్ చారి, వేంకటాపూర్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ బండి శ్రీను, ములుగు పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోడ సతీష్, జిల్లా నాయకులు భిక్షపతి, రవీందర్ జిల్లా యూత్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సకినాలు చేసి సమగ్ర శిక్షా ఉద్యోగుల నిరసన

### 28వ రోజుకు చేరుకున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళన

ములుగు, సూర్యప్రతినిధి జనవరి 6 (మేజర్ న్యూస్): ములుగు జిల్లాలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె సోమవారం నాటికి 28వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ గత సంవత్సరం ఎన్నికల ముందు టిపిసిసి అధ్యక్ష హోదాలో ఉండి తమ ప్రభుత్వం రాగానే 100 రోజుల్లో రెగ్యులర్ చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో ఉండి రెగ్యులర్ చేస్తామని ఇచ్చిన మాట తప్పుకోవడం సరికాదని, సమాన పనికి సమాన వేతనం అనే కోర్ట్ తీర్పును పట్టించుకోకుండా రెగ్యులర్ చేయకూడదన్న తీర్పును పట్టించుకోవడం





ఏమిటని అన్నారు. తాము చేస్తున్న న్యాయపోరాటంలో ఏ అధికారికి గానీ రాజకీయ నాయకులకు గాని భయపడేది లేదని, తమ సమస్యలన్నీ కూడా న్యాయమైనవేనని పరిష్కరించేంతవరకు సమ్మెను విరమించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, మహిళ అధ్యక్షులు జీవనప్రియ,కోశాధికారి కుమార్ పాడియా, ఉపాధ్యక్షులు ఎండీ ఫిరోజ్, భూరెడ్డి విష్ణు, సహాయ కార్యదర్శులు సుజాత, సమన్వయకర్తలు చిరంజీవి, రాజేశ్వరి, దేవి,లలిత, ప్రమీల, అర్చన,కార్యవర్గ సభ్యులు జాటోత్ రవి, దేవేందర్, లక్కి రవి, చందన, మమత, సుబ్బారెడ్డి, రమేష్, సంజీవ, స్వాతి, స్వప్నలత, యశోద, స్వరూప, రజిత, ఈశ్వరి, స్పెషల్ ఆఫీసర్లు,సమగ్ర శిక్షా ఉద్యోగస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ ను జయప్రదం చేయండి

స్టేషన్ ఘనపూర్, జనవరి6,మేజర్ న్యూస్( సూర్య): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో ఎమ్మెస్పీ మండల అధ్యక్షుడు గాదే శ్రీధర్ మాదిగ అధ్యక్షతన సమావేశం జరిగింది.సోమవారం జరిగినఈ సమావేశంలో ముఖ్య అతిధిగా ఎంఎస్పి జిల్లా కార్యదర్శి మంద శ్రీనివాస్ మాదిగ, పాల్గొని మాట్లాడారు.ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్ర, మంద కృష్ణ మాదిగ నాయకత్వం గురించి తెలియజేశారు.అదేవిధంగా మాదిగ సమాజానికి, మాదిగేతర సమాజానికి చేసిన కృషి, పోరాటాల గురించి వివరించారు. అలాగే మంద కృష్ణ మాదిగ పిలుపులో భాగంగా వెయ్యి గొంతుకలు...లక్ష డప్పులతో ఫిబ్రవరి 7 న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని ఇంటికో మనిషి, జబ్బకో డప్పు అనే నినాదంతో హైదరాబాద్ కు కదలాలని పిలుపునివ్వడం జరిగింది.మాదిగలంతా ఏకమై తరలి హైదరాబాద్ నగరం నడిబొడ్డున దిక్కులు పిక్కటిల్లేలా మాదిగ దండోరా మోగించాలన్నారు.ఈ సమావేశంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు రడపాక ఆదమ్ మాదిగ , ఆరూరి శ్రీనివాస్ మాదిగ ,చాడ ఏలీయామాదిగ , ఎంఎస్పి జిల్లా నాయకులు నలిమెల నాగరాజుమాదిగ, ఎమ్మార్పీఎస్ స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడు



గుర్రం నవీన్ మాదిగ జఫర్గడ్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గాదేపాక మహేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం అశోక్ మాదిగ, సిపిఎం నాయకులు గుర్రం వెంకటయ్య, శ్రీనివాస్, హరిబాబు, ఎమ్మార్పీఎస్ మండల నాయకులు గుర్రం వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



## వెంకటాపూర్ నూతన తాసిల్దారుగా గిరిబాబు

వెంకటాపూర్(రామప్ప) జనవరి 6 మేజర్ న్యూస్ సూర్య : మండల నూతన తాసిల్దారుగా డి.గిరిబాబు సోమవారం బాద్యతలు స్వీకరించారు. గతం లో ఇక్కడ పని చేసిన తాసిల్దార్ సదానందం ఇటీవల పదవి విరమణ పొందారు. తాడ్వాయిలో పనిచేస్తున్న తాసిల్దార్ గిరిబాబు బదిలీపై వెంకటాపూర్ రాగా అంతకుముందు రామప్ప కి చేరుకొని రామలింగేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా తాసిల్దార్ గిరిబాబు మాట్లాడు తూ. మండల ప్రజల సమస్యల పరిస్కారం కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వివిధ పనుల నిమిత్తం ప్రజలు నేరుగా కార్యాలయానికి రావాలని పిలుపునిచ్చారు. ఏ సమస్య ఉన్న నేరుగా తనను సంప్రదించాలని చూచించారు. విధి నిర్వహన లో భాగంగా అందరూ సాకరించాలని అయన కోరారు.

## శభాష్ అంగన్వాడి సెంటర్

### యూనిఫామ్ తో అలరించిన పిల్లలు

### డిడబ్ల్యుఓ చిన్నయ్య



టేకుమట్ల జనవరి 06 మేజర్ మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డి పేట అంగన్వాడి సెంటర్ 2 లో అత్యధికంగా పిల్లలు అంగన్వాడి సెంటర్లో ఉన్నారని, సెంటర్లో అన్ని విధాల మౌలిక సదుపాయాలు సక్రమంగా ఉన్నాయని, ప్రీ స్కూల్ పిల్లలు చాలామంది అంగన్వాడి సెంటర్ చదువుకుంటున్నారని, జిల్లాలోని ఇలాగా పిల్లలు క్రమశిక్షణ బద్ధంగా ఎక్కడలేరని బి డబ్ల్యు ఓ చిన్నయ్య, సిడిపిఓ మల్లేశ్వరి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ, అంగన్వాడి టీచర్ అంగన్వాడి టీచర్ కొండ్ర నిర్మల, ఆయా కొలుగూరి వినోద, గ్రామ యొక్క సంఘం అధ్యక్షురాలు చిలుక లలిత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలోనే అన్ని గ్రామాల అభివృద్ధి

### ఎకరాకు రూ.12 వేల రైతు భరోసా ఇస్తాం

### పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక విధ్వంసం సృష్టించింది

### రూ.7లక్షల కోట్ల అప్పులల్లో ఉన్నా,

### ప్రజలకిచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

### టేకుమట్ల బస్టాండ్ కూడలిలో రైతు భరోసా సంబురాల్లో

### పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



టేకుమట్ల జనవరి 06 మేజర్ న్యూస్ సూర్య : ప్రజాప్రభుత్వ పాలనలోనే అన్ని గ్రామాల అభివృద్ధి సాధ్యమని, ఎటువంటి ఆంక్షలు లేకుండా రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం టేకుమట్ల మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించారు. వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు, వివిధ శాఖల అధికారులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా రాఘవ రెడ్డిపేట గ్రామంలో రూ.12 లక్షలతో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆరెపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అదేవిధంగా, రూ.304 లక్షలతో వెల్లంపల్లి గ్రామం నుండి ఎంపేడు గ్రామం వరకు నూతన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.10 లక్షలతో ఎంపేడు గ్రామంలో రైతులు పొలాలకు వెళ్లే ఆయకట్టు రోడ్డును ప్రారంభించారు. వెలిశాల గ్రామంలో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. టేకుమట్ల మండల కేంద్రంలోని యం.ఆర్.సి బిల్డింగ్ లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 30 మంది కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు రూ.30,03,480 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్క పేద ప్రజలకు అందేలా చూస్తానని అన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో ప్రజాప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో మండలానికి ఇచ్చిన అన్ని హామీలను త్వరలోనే నెరవేస్తామని, మండల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన అన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు టేకుమట్ల బస్టాండ్ సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు భరోసా సంబురాల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.ప్రజా ప్రభుత్వం ఈ నెల 26 నుండి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలను అమలు చేస్తుండటం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని హర్షం వ్యక్తం చేశారు. గత పదేళ్ల పాటు పాలించిన ప్రభుత్వానికి సరైన ఆర్థిక క్రమశిక్షణ లేకపోవడం వల్ల అడ్డగోలుగా కమిషన్లకు కక్కుర్తి పడి అడ్డమైన పనులు చేయడం వల్లే రాష్ట్రం అప్పుల పాలైనట్లు తెలిపారు. రూ.7 లక్షల కోట్లు అప్పులతో ఉన్న సమయంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ప్రజలకు ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేసే విషయంలో ఎక్కడా తగ్గడం లేదన్నారు. రూ.22 వేల కోట్లతో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేశామని అన్నారు. సన్న ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూ ఓ చిన్నయ్య, సిడిపిఓ మల్లేశ్వరి, ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజ, ఎంపీడీవో పనస అనిత, ఎంపీ ఓ సురేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ , మాజీ జడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, వై నాల రవీందర్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, జిల్లా నాయకులు కత్తి సంపత్ గౌడ్, తోట గట్టయ్య , దొంతుల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసరపుసానందం , కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మోతే రాజమౌళి, మాదం కొమరయ్య ,ఎంపీటీసీల ఫోరం మండల మాజీ అధ్యక్షులు సంగి రవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూర వెంకటరాజిరెడ్డి, చింతలపల్లి స్వామి రావు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు బండి సుదర్శన్ గౌడ్ , మండల నాయకులు వంగ నరేష్, కొయ్యల చిరంజీవి , ఎలా బోయిన రాజేందర్, దుభ్యాల మాజీ ఎంపీటీసీ పోలు దాసరి రాజేశం,అధికారులు పాల్గొన్నారు.





# పిడిఎస్ బియ్యాం పట్టివేత

### సోదాల్లో 453 క్వింటాన్లు స్వాధీన పరుచుకున్న

### టాస్క్ ఫోర్స్ అధికారులు

### లారీ,బొలెరో సీజ్, ముగ్గురి పై కేసు నమోదు



రేగొండ,జనవరి 06,మేజర్ న్యూస్ (సూర్య): పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం (పిడిఎస్)ను రైస్ మిల్లులో అక్రమంగా నిలువ చేసిన మిల్లు పై టాస్క్ ఫోర్స్ అధికారులు సోమవారం మెరుపు దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్నారు.టాస్క్ ఫోర్స్ అధికారుల వివరాల ప్రకారం.. రేగొండ మండలం భాగిర్తిపేట గ్రామంలోని దుర్గ భవాని ట్రేడర్స్ రైస్ మిల్లులో ఉదయం టాస్క్ ఫోర్స్ అధికారులు, రేగొండ పోలీస్ స్టేషన్ సిబ్బంది దాడుల నిర్వహించి అక్రమంగా నిల్వచేసి ఉన్న 453 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టుకోవడం జరిగినదన్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులు పట్టుకున్న పిడిఎస్ బియ్యంను మండల రెవెన్యూ అధికారులతో పంచనామా నిర్వహించి



బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులు, రెవెన్యూ అధికారుతో కలిసి స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని లింగాల గ్రామంలోని లక్ష్మి ట్రేడర్స్ తరలించడం జరిగింది. అక్రమంగా రైస్ మిల్లులో ఉన్న పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న విషయంపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ కూడా నమోదు చేశామని వారు పేర్కొన్నారు. ఈ తనిఖీలలో భూపాలపల్లి సివిల్ సప్లై ఏసిఎస్ఓ వేణు, రేగొండ నాయబ్ తాసిల్దార్ ఎండి రజాక్, మండల గిర్దవార్ జూపాక నరేష్ కుమార్, జూనియర్ అసిస్టెంట్లు గుర్రం రాజు, పొనగంటి రమేష్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఇసుక కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు బదనం చేస్తున్నారు

### బీఆర్ఎస్ మంథని నియోజక వర్గ మహిళా అధ్యక్షురాలు గీత

కాటారం, జనవరి 06, మేజర్ సూర్య న్యూస్: ఇసుక కోసమే కాలేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ నాయకులు బదనం చేస్తున్నారని బి ఆర్ ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మంథని నియోజకవర్గం లో ఇసుకను అక్రమంగా కొల్లగొడుతూ అవి బీఆర్ఎస్ వాళ్లవే అనడం సిగ్గుచేటని, ఇంకెన్ని రోజులు అబద్దాలతో కాలం గడుపుతారని విమర్శించారు. శ్రీధర్బాబును విమర్శించే స్థాయి కాదని చెప్తున్న కాంగ్రెస్ నాయకులు ముందుగా ఒక విషయం గుర్తించాలని శ్రీధర్బాబుకు రాజ్యాంగ వర్తించదా? అని ఆమె ప్రశ్నించారు. రాజ్యాంగం కల్పించిన భావప్రకటనా స్వేఛ్ఛ హక్కులో భాగంగా రాజ్యాంగ బద్దంగా మేము ప్రశ్నిస్తే ఆ ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగతంగా విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. ఒకవైపు కాళేశ్వరం ప్రాజెక్టు ఎండబెట్టి ఎడారిలా మార్చి ఇసుకను అక్రమంగా దోచుకెల్లడమే కాకుండా కాళేశ్వరం కూలిందని చేసిన తప్పుడు ఆరోపణలను నిజం చేయడానికి అన్నారం ప్రాజెక్ట్ దిగువన వందలాది లారీలతో ఇసుకను తోడేస్తున్నారని విమర్శించారు. అన్నారం బ్యారేజీకి ఎలాంటి ప్రమాదం వాటిల్లినా దానికి శ్రీదర్బాబే బాధ్యత వహించాలని ఆమె డిమాండ్ చేశారు. మహదేవ్పూర్లో ఒక నాయకుడు షాడోలా వ్యవహరిస్తూ కిందిస్థాయి నాయకులకు స్క్రిప్టులు రాసిచ్చి తాను మాత్రం వెనుకుండి రాజకీ యం నడుపుతున్నాడని, ద మ్ముంటే ఆ



నాయకుడు తా ము అడిగిన ప్రశ్నలకు సమా ధానం చెప్పాలని అన్నారు. మంథని నియోజకవర్గంలో వనరులన్నీ దోపిడీకి గురవు తున్నాయి, మేము అధికారం లోకి వచ్చాక ఆ దోపిడీని అరి కడుతామని పదే పదే అప్పటి ఇసుక లారీలన్నీ బీ.అర్.ఎస్ వాళ్ళవి అని అసత్య ప్రచారాలు చేసిన శ్రీధర్బాబు గెలిచి ఏడాదైనా ఎందుకు దోపిడీని ఆపడం లేదని ఆమె ప్రశ్నించారు. అప్పుడు ఇసుక రవాణా జరిగితే మా నాయకున్ని బదనాం చేసిన శ్రీధర్బాబు ఇప్పుడు ఏకంగా ప్రాజెక్టను పడావు పెట్టి తరలిస్తున్న ఇసుక అక్రమ రవాణా ద్వారా ఎవరి జేబులు నిండుతున్నాయో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా చౌకబారు ఆరోపణలు అక్రమ ఇసుక రవాణాను ఆపకుంటే ప్రజాక్షేత్రంలో ప్రజలే బుద్ధిచెప్తారని హెచ్చరించారు.



## దాతల సహకారంతో కళాశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం



చిట్యాల, జనవరి 6 మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమంను జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంకన్న ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీదేవి, లెక్చరర్లు, రైస్ మిల్ యజమానులు బీరవోలు నిర్మల, వినయ్, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి రాజు, పేరెంట్ బిక్షపతిల సహాయంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంకన్న కళాశాల ప్రిన్సిపల్ బి శ్రీదేవి లు మాట్లాడుతూ విద్యార్థులు రెగ్యులర్ అటెండెన్స్ పర్సంటేజ్ పెంచడానికి, ఉత్తీర్ణత శాతాన్ని పెంచడానికి దాతల సహాయంతో ఈ ప్రోగ్రాంను ప్రారంభించామని చెప్పారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సరైన సమయం పాలన పాటిస్తూ కళాశాలకు రెగ్యులర్ గా హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్లు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ప్రథమ బహుమతి గెలుపొందిన కారుణ్య జ్యోతి విద్యార్థులు

### అభినందించిన స్కూల్ చైర్మన్ మరియా దాస్

నల్లబెల్లి జనవరి 6(మేజర్ న్యూస్)సూర్య: నల్లబెల్లి మండల కేంద్రంలో ఉన్న కారుణ్య జ్యోతి హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు వరంగల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం సంగెం మండల కేంద్రంలో జరిగిన వరంగల్ జిల్లా స్థాయి కబడ్డీ సబ్ జూనియర్ బాల బాలికల క్రీడా పోటీల్లో బాలికల విభాగంలో ప్రథ మ బహుమతి గెలుపొందిన నర్సం పేట జోన్ టీమ్ కి ప్రాతినిధ్యం వహించిన విద్యార్థినిలు బట్టు షర్మిష్ట, మంద కీర్తి రెడ్డి లను , బాలుర విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి కబడ్డీ క్యాంప్ కు ఎంపిక అయిన విద్యార్థులు భూక్య సునీల్, పుట్టపాక గణేష్ లను పాఠశాల చైర్మన్ మరియా దాస్, స్కూల్ ప్రిన్సిపల్ ఉషారాణి అభినందించారు ఈ కార్యక్రమంలో కారుణ్య జ్యోతి హై స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కందుల కుమారస్వామి ఉపాధ్యాయ బృందం , వ్యాయామ విద్య ఉపాధ్యాయులు యాట రవికుమార్, మైదం రాజశేఖర్, నిమ్మల సునీల్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.



# రైతు భరోసా రూ. 15000 ఇచ్చే వరకు ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వం

### రైతులకు రేవంత్ క్షమాపణ చెప్పాలి

### దగాకోరు కాంగ్రెస్ పార్టీని రైతులు నిలదీయాలి

### ములుగు రైతు నిరసనలో మాజీ జడ్పీ చైర్ పర్సన్, ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ ఇంచార్జ్ బడే నాగజ్యోతి పిలుపు

### ములుగులో రైతు భరోసా కోసం కదం తొక్కిన గులాబీ శ్రేణులు

### పట్టణంలో ర్యాలీ, ప్రధాన రహదారి రాస్తారోకో

ములుగు రూరల్, జనవరి 6 (మేజర్ న్యూస్ సూర్య ) : రైతులకు రైతు భరోసా కింద రూ15000 ఇచ్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిద్రపోనివ్వమని ములుగు మాజీ జడ్పీ చైర్ పర్సన్, బీఆర్ ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి హెచ్చరించారు. రైతు భరోసా పై మాట తప్పిన కాంగ్రెస్ పార్టీ తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం బీఆర్ఎస్ శ్రేణులు ములుగులో భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్ మీదుగా ర్యాలీ చేపట్టారు. జాతీయ రహదారి పై జిల్లా ఆస్పత్రి సెంటర్ సమీపంలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జీ బడే నాగజ్యోతి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పిందన్నారు. రాహుల్ గాంధీతోనే ప్రకటించిన రైతు భరోసాకు విలువలేకుండా రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తుందని మండిపడ్డారు. రైతు భరోసాపై మాట తప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పి ముక్కు నేలకు రాయాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో రైతులను దగా చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ సాధించిన కెసిఆర్ రైతుబంధు పథకం కింద లక్ష కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశారని గుర్తు చేశారు రైతులకు రూ. 15వేలు అందించాలని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన నిరంతరం ఉద్యమిస్తానని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేములపల్లి బిక్షపతి, రమేష్ రెడ్డి బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఎట్టి జగదీష్, గొర్రె సమ్మయ్య దుర్గం రమణయ్య సునీల్ తుమ్మ మల్లారెడ్డి, ఇరుప విజయ, చెన్న విజయ్, చంద్రమౌళి, గండి కుమార్, పోరిక విజయరాం నాయక్, బైకాని సాగర్, మ్యాదరి రమణయ్య, ఇందారపు లాలయ్య, గరిగే రఘు, దూడబోయిన శ్రీనివాస్, మహేందర్, అనిల్ తోపాటు పలువురు కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.







## కబ్జాకు గురైన 16గుంటల భూమిని

# మల్లంపల్లి జీపీకి తిరిగి కేటాయించండి



### కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ ను అమలు చేయాలి

### మేడారం జాతరలో లక్ష్మీదేవరల విడిది సత్రాన్ని నిర్మించాలి

### గ్రీవెన్స్ లో కలెక్టర్ కు 49వినతులు

ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 6 (మేజర్ న్యూస్): ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామపంచాయతీకి సంబంధించిన 16గుంటల స్థలం కబ్జాకు గురైందని, కోర్టులో జీపీకి అనుకూలంగా జడ్జిమెంట్ కూడా వచ్చిందని, వెంటనే ఆ స్థలాన్ని జీపీకి కేటాయిస్తూ చర్యలు తీసుకోవాలని మల్లంపల్లి గ్రామస్థులు వనమ శ్రీనివాస్, గొర్రె కుమారస్వామి, చీదర సంతోష్, ఎండి.చోటే, మొర్రిరాజుయాదవ్ కలెక్టర్ దివాకర టీఎస్ ను కోరారు. సోమవారం కలెక్టరేట్ లో జరిగిన గ్రీవెన్స్ కార్యక్రమంలో ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లంపల్లి గ్రామపంచాయతీకి 2ఎకరాల స్థలం ఉందని, ఆ స్థలంలో 16గుంటలు కబ్జాకు గురైందని, కోర్టులో దావా వేయగా జీపీకే అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. ప్రస్తుతం మల్లంపల్లి మండలంగా ఏర్పాటు అయినందున వెంటనే ఆ స్థలాన్ని తిరిగి జీపీకి అప్పగించేలా చొరవ తీసుకోవాలని కోరారు. జడ్జిమెంట్‌కు సంబంధించిన కాపీని సైతం అదనపు కలెక్టర్ కు అందజేశారు. అదేవిధంగా మేడారంమహాజారలో ఆదివాసీ నాయకపోడ్ ల ఆరాధ్య దైవమైన లక్ష్మీదేవరలకు విడిది సత్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదివాసీ నాయకపోడ్ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, పూజారులు కొత్త సదయ్య, ఆకుల మొగిలి, ఆకుల రాజు, కొత్త లక్ష్మయ్య కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 150లక్ష్మీదేవరలు జంపన్నవాగు నుంచి సమ్మక్క సారలమ్మ గద్దెల వరకు తరలివస్తాయన్నారు. ప్రత్యేక పూజాకార్యక్రమాలు ఉంటాయని, తమకు విడిది కేంద్రం నిర్మించాలని కోరారు. అదేవిధంగా గ్రీవెన్స్ కార్యక్రమంలో సోమవారం కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ మహేందర్ జీతో కలిసి 49దరఖాస్తులు స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలలో కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. దరఖాస్తులను పెండింగ్ లో ఉంచొద్దన్నారు. ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, సీపీవో ప్రకాష్, డీసీఎస్ఓ షా ఫైజల్ హుసేని, ఎలక్ట్రిసిటీ డీఈ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు




## మర్రిపల్లి గూడెంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

కమలాపూర్ జనవరి 6 మేజర్ న్యూస్ సూర్య : హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం మర్రిపల్లిగూడెం గ్రామానికి చెందిన ఎలిమి ఐలయ్య వ్యవసాయ భూమి వద్ద గుర్తుతెలియని మహిళా మృతదేహం ఉందన్న సమాచారం మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ఈ పరిశీలనలో పోలీసులకు పుర్రె, ఎముకలు, నల్లని జుట్టు, లేత పసుపు రంగు చీర, ఆకుపచ్చ రంగు జాకెట్, నీలం రంగు లంగా మొదలైన మృతదేహం ఆనవాళ్లు లభించాయి. మర్రిపల్లిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి మరుపాక ఆహారత్ గుర్తుతెలియని మృతదేహం

## డీసీసీబీ క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన పిఎసిఎస్ చైర్మెన్ యం. మనోజ్ గౌడ్



పర్వతగిరి (జనవరి 6) సూర్యా న్యూస్: పర్వతగిరి మండల కేంద్రం లో ని పిఎసిఎస్ కార్యాలయం లో డీసీసీబీ బ్యాంక్ క్యాలెండర్ క్యాలెండర్ ను పిఎసిఎస్ ఛైర్మెన్ యం. మనోజ్ గౌడ్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమం లో స్థానిక రైతులు మాజీ ఎంపీటీసీ మాడ్గుల రాజు నాగుల బాబు జంగా సదానందం యాకయ్య రవి భాస్కర్ కార్యాలయ సిబ్బంది సంపత్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

### 420 హామీలతో అధికారంలోకి వచ్చి మోసం చేస్తున్న కాంగ్రెస్

### బీసీ లకు రూ.40 వేల కోట్ల బడ్జెట్ కేటాయించాలి

### బీజేపీ రాష్ట్ర నాయకులు - డా.పగడాల కాళీ ప్రసాద్ రావు

హన్మకొండ జనవరి 6 మేజర్ న్యూస్ (సూర్య )కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు,పరకాల నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు.సోమవారం హన్మకొండ హంటర్ రోడ్ లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ ఓబిసి మోర్చా ఆద్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కాళి ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీలో భాగంగా కామారెడ్డి బహిరంగ సభలో డిక్లరేషన్ ప్రకటించిన విధంగా స్థానిక ఎన్నికల్లోను బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల బడ్జెట్ బీసీలకు కేటాయిస్తామన్న హామీ సైతం అమలు కాలేదని,గత సంవత్సరం 20 వేల కోట్లు,ఈ సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు మొత్తం 40 వేల కోట్ల రూపాయలు ఈ బడ్జెట్ సమావేశంలో ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన రెండు వాగ్దానాలు అమలు పరచకుంటే బీజేపీ ఓబీసీ మోర్చా గ్రామ స్థాయి నుండి ఉద్యమం చేపట్టి బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం జరుపుతామని హెచ్చరించారు.కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పూర్ణాచారి , ఎర్ర గొల్ల శ్రీనివాస్ యాదవ్,అనిల్,సురేష్, వెంకటేశ్వర్లు,రాజు,సులోచన, సువర్ణ, శోభన్ తదితరులు పాల్గొన్నారు.



# కొమరం భీమ్ నేషనల్ అవార్డు అందుకున్న సుధాకర్



శాయంపేట, జనవరి 6 ( సూర్య న్యూస్ : బహుజన సాహిత్య అకాడమీ వారు శాయంపేట మండలం నేరేడుపల్లి హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు దబ్బా సుధాకర్ కు కొమరం భీమ్ నేషనల్ అవార్డు ను అందజేసింది. హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం రాత్రి బహుజన సాహిత్య అకాడమీ ఏడవ కాన్ఫరెన్స్ జరిగింది. ఈ సందర్భంగా అకాడమీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ చేతుల మీదుగా డబ్బా సుధాకర్ కొమరం భీమ్ నేషనల్ అవార్డును-2024ను అందుకున్నారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ సుధాకర్ నాయకపోడు తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తూ బహుజన సాహిత్యానికి కృషి చేశారని అన్నారు. విద్యార్థి దశలో ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ యు ఉద్యమ సంవత్సరంలో పనిచేశారని అన్నారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు మెస్ చార్జీల కోసంఉద్యమించారన్నారు. అన్ని వర్గాల హక్కుల కోసం ప్రజా పోరాటాలు చేశారని పేర్కొన్నారు. తునికాకు కూలీలకు గిట్టుబాటు ధర, గుత్తి కోయిల కోసం ఉద్యమించారన్నారు. వృత్తిలో నిబద్ధతతో పని చేస్తూ సామాజిక వర్గాల సమస్యలనుపరిష్కరించేందుకు కృషి చేస్తున్న సుధాకర్ సేవలను గుర్తించి కొమరం భీం నేషనల్ అవార్డుకు అందించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్,విష్ణు,వనమాల ,పద్మావతి, రమేష్ , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు, ఉపాధ్యాయ వర్గం, ప్రజా ప్రతినిధులు సుధాకర్ను అభినందించారు.

## యాదవ సంఘం అధ్యక్షులుగా సుధాకర్ సాయికుమార్

### యాదవుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తాం



హసన్ పర్తి జనవరి 6 మేజర్ న్యూస్ (సూర్య).హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండల కేంద్రంలో యాదవ సంఘం అధ్యక్షులుగా మారం సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా వేల్పుల సాయికుమార్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం యాదవ సంఘ కార్యాలయంలో మాట్లాడుతూ యాదవుల అభ్యున్నతికి నిరంతరం శ్రమిస్తామని హామీ ఇచ్చారు. యాదవుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తూ ప్రజల మన్ననలను పొందుతామని అన్నారు.అలాగే సంఘ ఉపాధ్యక్షులుగా అట్ల చిన్న ఎల్లయ్య, కాల్వ శ్రీనివాస్,కోశాధికారులుగా మారం సదానందం, మర్రి శ్రీనివాస్, సభ్యులుగా రణధీర్ వేల్పుల చక్రవర్తి, కాల్వ సాయి కృష్ణ, మల్లయ్య,మారం రాకేష్,అంజయ్యలు ఎన్నికైనట్టు ప్రకటించారు. తమపై ఎంతో నమ్మకం ఉంచి తమను ఎన్నుకున్నందుకుగాను సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఎన్నికైన యాదవ కమిటీ సభ్యులను పలువురు అభినందిస్తూ,ప్రశంసలను తెలియజేశారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## -దంతాలపల్లి లో కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

## డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్



దంతాలపల్లి జనవరి 06(సూర్య మేజర్ న్యూస్) మండలంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా రైతు భరోసా ఇందిరమ్మ భరోసా అమలు చేయడం హర్షనీయమని ప్రభుత్వ విప్ డోర్నకల్ సభ్యులు జాటోత్ రామచంద్రు నాయక్ అన్నారు సోమవారం దంతాలపల్లి మండల కేంద్రంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు వెనకాడబోధని అన్నారు,ఉచిత బస్సు ప్రయాణం,రైతు రుణమాఫీ,నేడు రైతు భరోసా ఇందిరమ్మ భరోసా పలు అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం సంతోషకరమని అన్నారు వృద్ధాప్య పెన్షన్ త్వరలో అమలు చేస్తామని అన్ని హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్కు ఎదురులేదని అన్నారు ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రజలకు త్వరలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని సర్వే కూడా పూర్తయిందని అన్నారు కాంగ్రెస్ నాయకులు ప్రజలతో మమేకమై పనిచేస్తూ స్థానిక ఎన్నికల్లో అధ

# టిఎస్ యూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఎంఈఓ లక్ష్మ




డోర్నకల్ జనవరి 06: మేజర్ న్యూస్ (సూర్య) బడుగు బలహీన వర్గాలు చదువుతున్న ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని డోర్నకల్ ఎంఈఓ లక్ష్మ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ డైరీని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ చేస్తున్న పోరాటాలు ఉపాధ్యాయుల సంక్షేమంకోసం కాకుండా పాఠశాలలో బలోపేతం కావడానికి ఎంతో ఉపయోగపడుతున్నాయన్నారు.సంఘాలు ఏవైనా విద్యార్థుల భవిష్యత్తు కోసం కార్యక్రమాలు నిర్వహించవలసిన అవసరాన్ని గుర్తించినప్పుడే ఆ సంఘాల ఔన్నత్యం పెరుగుతుందన్నారు యుటిఎఫ్ సభ్యులు పూర్తి కమిట్మెంట్తో పనిచేస్తారన్నారు అనంతరం టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి బండి. నరసింహారావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలే కాకుండా సామాజిక స్పృహతో యూటీఎఫ్ గా ఎన్నో కార్యక్రమాలు చేస్తుందని అదేవిధంగా విద్యభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తుందన్నారు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో అలుగుబెల్లి నర్సిరెడ్డి గారిని అత్యధిక మెజార్టీతో గెలిపించి ఉపాధ్యాయ సమస్యల కోసం నిరంతరం ప్రశ్నించే గొంతుకను చట్టసభల్లో పంపించాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని సమగ్ర శిక్షణ ఉద్యోగ సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్కరించి వారికి పూర్తి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఎన్నో రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఉదాహరణ అన్నారు.ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు అదేవిధంగా సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వారు కోరారు.సమస్యలు పరిష్కరించకుంటే మరో మారు పోరాటాలు చేయడానికి టీఎస్ యుటిఎఫ్ గా ముందుంటుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వివేక్,అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎండి.అబ్దుల్ అజీజ్,శివప్రసాద్,సాహెబ్ అలీ సోమనబోయిన .శ్రీను,శంకర్, రాములు,అజయ్ కుమార్ , ఖాజా,చంద్రశేఖర్ బుచ్చయ్య,సీతారాములు రేణుక,అమీనా, కృష్ణ , తదితరులు పాల్గొన్నారు

# అబద్ధపు హామీలతో అన్నదాత ఆగమాగం..?



### రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్

### మండల పార్టీ అధ్యక్షులు బల్గురు తిరుపతిరావు

### రోడ్డుపై కూర్చుని నిరసన తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

మొగుళ్లపల్లి జనవరి 6 మేజర్ న్యూస్( సూర్య )అబద్ధపు హామీలతో అన్నదాతలను ఆగం చేస్తూ కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేసిందని బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు భల్గురి తిరుపతిరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో రైతు భరోసా రూ.15 వేలు అందిస్తామని చెప్పి రూ.12 వేలకు తగ్గించి ఇవ్వడం రైతులను మోసం చేయడమేనని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు బి ఆర్ ఎస్ మండల పార్టీ నాయకులతో కలిసి,ప్రధాన రహదారిపై కూర్చుని నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు అందించని దుస్థితిలో కాంగ్రెస్ పార్టీ ఉన్నదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రైతులకు రైతు భరోసా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని చెప్పి ఇవ్వలేదని,రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు బంధు రూ.15 వేలు ఇవ్వాలని,రూ.12 వేలు ఇస్తా మని ప్రభుత్వం ప్రకటించడం సరికాదన్నారు. రైతు బంధుకు కాంగ్రెస్ ఒక సంవత్సరం ఎగ్గొట్టిందని దానిని కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.మిగిలిన రైతులకు రావల్సిన రూ.2 లక్షల రుణమాఫీ ఇంకా తేల్చకుండానే ప్రభుత్వం ఉందని మండిపడ్డారు.రూ.15 వేల రైతుబంధును వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య మాజీ సర్పంచ్లు, నైనకంటి ప్రభాకర్ రెడ్డి, నరహరి వెంకటరెడ్డి, దానబోయిన రాములు, గ్రామ అధ్యక్షులు, గడ్డం రాజు గౌడ్, కత్తి రాజు, రామ్ రెడ్డి,నరెడ్ల రాజు, ఇంగ్లీ వీరన్న, అరెల్లి రమేష్, లక్ష్మణ్ , సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ వేశాల రాజు పటేల్ ,పార్టీ నాయకులు, ముడుపు రవీందర్, చెక్క శ్రీధర్, రవీందర్రావు, రమేష్ , బైరగోని లవన్న, సప్పిడి సంపత్ , గడ్డం రమేష్ గౌడ్ , జక్కుల రమేష్ యాదవ్ ,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# బ్రాహ్మణపల్లి బాధితులకు సీఎంఆర్ఎఫ్

# చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్



గూడూరు జనవరి 6 మేజర్ న్యూస్ (సూర్య ): మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పలువురికి ఎమ్మెల్యే మురళీనాయక్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఈ చెక్కులను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్‌గౌడ్ సమక్షంలో అందజేశారు. బానోత్ విజయశాంతి, పింగిలి కవిత, బానోత్ అనసూయలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆపదలో పేదలను ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటోందని అన్నారు. అన్నివర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లి సారయ్య, భూపతి శ్రీను, కారింగుల శ్రీను, దారావత్ కీర్య, బాలు, వీరన్న, శ్రీను, బాబ్లా, పింగిలి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

### హసన్పర్తి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు

### స్కూల్ బ్యాగ్స్ పంపిణీ




హసన్ పర్తి, జనవరి 6, మేజర్ న్యూస్ (సూర్య). లయన్స్ క్లబ్ ఆఫ్ హసన్ పర్తి ఆధ్వర్యంలో సోమవారం కస్తూరిబా విద్యాలయం నందు విద్యార్థినులకు బ్యాక్స్ పంపిణీ చేయడం జరిగింది. క్లబ్ అధ్యక్షుడు లయన్ ఇనుముల కృపాకర్ అధ్యక్ష తన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. లయన్స్ అంతర్జాతీయ సేవా సంస్థ ప్రపంచవ్యాప్తంగా సుమారు 210 దేశాల్లో విస్తృత స్థాయి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైతే అవసరార్థులుంటారో అక్కడ లయన్స్ సభ్యులు వారికి కావలసిన మౌలిక సదుపాయాలు అందిస్తున్నామన్నారు. మన ఉమ్మడి వరంగల్ జిల్లాలో అన్ని గ్రామాలలో లయన్స్ సేవా కార్యక్రమాలు విరివిగా సాగుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు కావాల్సిన సదుపాయాలు సమకూర్చున్నారని, జిల్లాలో లయన్స్ కంటి వైద్యశాల లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వందమంది విద్యార్థినులకు స్కూల్ బ్యాగ్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకత్వం సమన్వయకర్త డాక్టర్ దీవి అజిత్ కుమార్, వెలగందుల భీష్మనాదం, నాగమళ్ళ సుధీర్, చిలగాని మోహన్, గోపరాజు యాదగిరి, తోట సంపత్, శ్యాం సుందర్, పాపిశెట్టి కిరణ్ కుమార్ పాఠశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

### ఆరు గ్యారెంటీలను ,రైతు డిక్లరేషన్ అమలు చేయాలి

### రైతు భరోసా పై మోసం చేసిన ప్రభుత్వ వైఖరికి

### నిరసనగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా



నర్సంపేట, జనవరి 6, మేజర్ న్యూస్ (సూర్య):కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు, వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో రైతుల ఓట్ల కోసం అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి నేడు రైతులను మోసం చేస్తూ ఇచ్చిన ఒక్క హామీ నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రచేస్తుంది అని నర్సంపేట పట్టణం అమరవీరుల స్థూపం వద్ద టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకట నారాయణ గౌడ్ మాట్లాడుతూ రైతు భరోసాను ఎకరాకు 7500 సంవత్సరానికి 1500 0 చొప్పున ఇస్తామని చెప్పి నేడు 12000 ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే అన్నారు. బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు మాట్లాడుతూ రైతు లను, రైతు కూలీలను, కౌలు రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చి ఇప్పుడు తప్పించుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు తిరగబడతారు అన్నారు.బోనస్ చెల్లిస్తామని చెప్పి పూర్తిగా చెల్లింపులు చేయలేదు.రైతులకు రుణమాఫీ పూర్తిగా చేస్తామని చెప్పి మోసం చేసింది అని ఇట్లా అన్ని రకాలుగా మోసం చేస్తూన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరినీ ప్రజల్లో ఎండ గడుతం అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్లు,క్లస్టర్ బాధ్యులు, యూత్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, యూత్ కార్యదర్శి, పట్టణకమిటీ బాధ్యులు, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు, మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులను కలిసిన సురేందర్ రెడ్డి



హసన్పర్తి, జనవరి 6, మేజర్ న్యూస్ (సూర్య). హనుమకొండ జిల్లా పర్యటనకు వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కు వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు ఆధ్వర్యంలో సోమవారం స్వాగతం పలికి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసన్ కాంగ్రెస్ అధ్యక్షులు పింగిలి వెంకట్ రెడ్డి మాజీ మార్కెట్ డైరెక్టర్ వీసం సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ తంగలపల్లి తిరుపతి జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరమల్ల రంజిత్ రెడ్డి, గద్దే చందర్ రావు, కేతపాక భగత్, మార్పాటి వంశీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత



నర్సంపేట, జనవరి 6, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట పట్టణం కమలాపురం లో రేషన్ బియ్యం ని అక్రమంగా నిల్వచేసిన వ్యక్తిని నర్సంపేట పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీఐ డి. రామ్మూర్తి మాట్లాడుతూ సోమవారం ఉదయం ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసేన రేషన్ బియ్యంను అక్రమంగా తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరలకు అమ్ముతున్నారని సమాచారం మేరకు నర్సంపేట ఎస్ఐ రవి కుమార్, అరుణ్ తమ సిబ్బంది తో వెళ్లి చూడగా అనుముల రాము ఇంటివద్ద అక్రమంగా నిల్వ చేసిన18 క్వింటాల్ ల పి డి ఎస్ బియ్యం నిల్వలు ఉన్నాయనే సమాచారం మేరకు దాడులు చేయగా దాదాపు 45 వేల రూపాయలు పిడిఎఫ్ బియ్యం దొరికినట్లు తెలిపారు. వాటిని పంచుల సమక్షం లో స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.నర్సంపేట మండలంలో ఎవరైనా పేకాట ,గంజాయి, పిడిఎస్ బియ్యం, పొగాకు ఉత్పత్తులకు సంబంధిత రవాణా వంటి చట్ట వ్యతిరేకమైన పనులు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్‌కు మహబూబాబాద్ జిల్లా విద్యార్థులు




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి6, మేజర్ న్యూస్ (సూర్య ):మహబూబ్ నగర్ జిల్లాలోని జడ్చర్ల పోలేపల్లి సెజ్ లో ఆరో తారీకు నుంచి తొమ్మిదవ తారీకు వరకు జరగబోయే రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొనుటకు జిల్లా స్థాయిలో విజేతలైన 8 ఇన్స్పైర్ ప్రాజెక్ట్స్ సంబంధించిన విద్యార్థులు మరియు రాష్ట్ర బాల వైజ్ఞానిక ప్రదర్శనలో విజేతలైన 13 ఎగ్జిబిట్ లకు సంబంధించిన విద్యార్థులు మరియు గైడ్ ఉపాధ్యాయులు మొత్తం 37 మంది రాష్ట్ర స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ లో పాల్గొనుటకు సోమవారం ఉదయం కలెక్టరేట్ ప్రాంగణం నుండి బయలుదేరారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జెండా ఊపి విద్యార్థుల బస్సును ప్రారంభించారు. కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ విద్యార్థులందరూ మీ మీ ఎగ్జిబిట్ ల ను చక్కగా ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో కూడా విజేతలు కావాలని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో డిఇఓ డాక్టర్ ఏ. రవీందర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో విజేతలైన మీరందరూ కూడా రాష్ట్రస్థాయిలో కూడా మహబూబాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అభిలాషించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఆర్.ఓ రాజేంద్రప్రసాద్, జిల్లా సైన్స్ ఆఫీసర్ బి.అప్పారావు, హెడ్మాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు లచ్చిరాం, ప్రధానోపాధ్యాయులు సంక బద్రి నారాయణ, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటించాలి



### బిజెపి ఓబీసీ మోర్చా డిమాండ్

ధర్మసాగర్ డిసెంబర్ 6( మేజర్ న్యూస్)బీ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని బిజెపి ఓబీసీ మోర్చా నాయకులు డిమాండ్ చేశారు. ఓబిసి ముచ్చ జిల్లా అధ్యక్షులు బాల్నే శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డిలో నిర్వహించిన బహిరంగ సభలో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చినర సంగతి వారు గుర్తు చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయడంతో పాటు ప్రతి సంవత్సరం 20,000 కోట్ల బడ్జెట్ను బీసీల కేటాయిస్తామని అన్నారని రాబోయే సంవత్సరానికి 40,000 కోట్ల రూపాయలు బడ్జెట్ కేటాయించి బీసిన సమస్యలు తీర్చాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు పరచకుంటే బిజెపి ఓబీసీ మోర్చా గ్రామ స్థాయి %ఎ%నుండి ఉద్యమం చేపట్టి బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో

మండల కోశాధికారి కదుగాయా రమేష్ ,ఎస్సీ మోర్చ మండల అధ్యక్షుడు కందుకూరి రజనీకర్ , మండల ప్రధాన కార్యదర్శి వెలిశాల శ్రీనివాస్ , ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు ఊరడి రాజు , మండల నాయకులు గుజ్జేటి రమేష్ గారు పాల్గొన్నారు

## ముసలమ్మ సన్నిధి లో జ్యోతక్క జన్మదిన వేడుకలు



కొత్తగూడ జనవరి 06 (మేజర్ న్యూస్ (సూర్య) బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సోమవారంరోజున గుంజేడు ముసలమ్మ సన్నిధి లో బర్త్ డే కేక్ కట్ చేసి ముసలమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడ మండల బి ఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి నెహ్రూ నాయక్ మాట్లాడుతూ ములుగు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం , ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం జ్యోతక్క అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. రానున్న రోజుల్లో జ్యోతక్క నాయకత్వం లో ములుగు గడ్డపై గులాబీ జెండా ఎగరేస్తామన్నారు . ఈ కార్యక్రమం మండలపార్టీ నాయకులు భూపతి తిరుపతి, మాజీ ఎంపీటీసీ ననుబోతుల లింగన్న,బంగారి నరేష్,అజ్మీరా రాజన్న, బానోత్ రవీందర్,బానోత్ నరేష్, బానోత్ రమేష్, రావోజి నాయక్.తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్టీయు టీ ఎస్ తోనే సమస్యల పరిష్కారం

### జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి



కేసముద్రం,డిసెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): పీఆర్టీయు టీఎస్ తోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి అన్నారు. సోమవారం మండలం లోని కల్వాల మోడల్ స్కూల్ లో సంఘం మండల శాఖ అధ్యక్షులు గోపాల శ్రీధర్ తో కలిసి జిల్లా ప్రధాన కార్యదర్శి మిర్యాల సతీష్ రెడ్డి పీఆర్టీయు టీ ఎస్ 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మిర్యాల సతీష్ రెడ్డి మాట్లా డుతూ...ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలు తమ సంఘం ఆధ్వర్యంలో త్వరలో పరిష్కరించబడ తాయని అన్నారు.ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ... పీఆర్టీయులో సభ్యత్వం పొందడం ఒక వరమని, సంఘ సభ్యుల సమస్యల పరిష్కారమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి బీరం జనార్దన్ రెడ్డి, మండల అసోసియేషన్ అధ్యక్షులు హరికృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ తో పాటు పలువురు ఉపాధ్యాయ,ఉపాధ్యాయ నీలు పాల్గొన్నారు.

# రైతుల పాలిట రాబందుగా మారిన కాంగ్రెస్ ప్రభుత్వం






### కడియం కాంగ్రెస్ పార్టీ నుండి పది పైసల నిధులు కూడా తీసుకురాలేదు

### రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శ

ధర్మసాగర్ డిసెంబర్ 6 (మేజర్ న్యూస్) రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ల పాలిట రాబందుగా మారిందని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం ధర్మసాగర్ మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం వద్ద నిరసన కార్యక్రమాన్ని బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మసాగర్ మండలం సర్పంచ్ ల ఫోరం మాజీ అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి అధ్యక్షత వహించగా మాజీ ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని రైతులను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు రైతుబంధు ఎకరాకు 7500 అందిస్తానని హామీ ఇచ్చిందని తెలిపారు. పెంచిన దాని ప్రకారం ఒక్కో రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు 15,000 బాకీ పడిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేంతవరకు దశలవారీగా ప్రజా ఉద్యమాలు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు చేయనున్నట్లు ఆయన తెలిపారు. చేసే ప్రభుత్వంలో రైతు బంధు పథకానికి అంతర్జాతీయ గుర్తింపు లభించిందని ఆయన గుర్తు చేశారు. ఈ పథకంపై ఐక్యరాజ్యసమితి ప్రస్తావించి ప్రశంసించిందని సంగతిని సదరు నేతలు మర్చిపోయి రైతులను, వ్యవసాయ రంగాన్ని చిన్నచూపు చూస్తున్నారని అన్నారు. కేటీఆర్ గ్రూపు వరకు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో ఏకకాలంలో నిరసన కార్యక్రమాలు చేపట్టామని ఆయన తెలిపారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం ప్రభుత్వాలకు చేటు చేస్తుందని ఆయన విమర్శించారు. రైతే రాజుగా బిఆర్ఎస్ పార్టీ వ్యవసాయం ఉంటే పండుగలా ఉండాలని కష్టపడితే వ్యవసాయం అంటే దండుగా అని రీతిలో నేటి ప్రభుత్వం వ్యవహరిస్తూ రైతులను ఇబ్బంది పెడుతుందని విమర్శించారు.

**సిగ్గు, శరం లేని కడియం శ్రీహరి**

నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ధర పది పైసలు తీసుకురాగానే కడియం శ్రీహరి సిగ్గు శరం లేకుండా వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. 2003 వ సంవత్సరం ఏప్రిల్ 27వ తేదీన ధర్మసాగర్ వేలేరు మండలంలోని వివిధ గ్రామాలకు సాగునీరు అందించడానికి 104కోట్ల రూపాయలతో వివిధ పనులు చేపట్టారని తెలిపారు. కెటిఆర్ ఈ పనులను ప్రారంభించగా నేడు తానే ఈ నిధులను మంజూరు చేసి పనులను ప్రారంభిస్తున్నట్లుగా గోబెల్స్ ప్రచారం చేసుకుంటున్నా కడియం శ్రీహరి ని



ప్రజలు నమ్మబోరని అన్నారు. కడియం శ్రీహరి తన కూతురు సీటు కోసమే పార్టీ మారారని విషయాన్ని నియోజకవర్గ ప్రజలు మర్చిపోలేదని తీవ్రంగా విమర్శించారు. కడియం శ్రీహరి నియోజకవర్గానికి ఇలాంటి నిధులు మంజూరు చేయకుండా పాత పనులను ప్రారంభిస్తూ ప్రజలు నమ్మించే ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తాను చేసింది శూన్యమని ఆయన విమర్శించారు. నేటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వానికి దాన్లో పనిచేసే ఎమ్మెల్యేలకు కూడా ఎలాంటి నిధులు నియోజకవర్గానికి ఇవ్వలేదని విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు హామీలను తో పాటు మహిళలకు బంగారం ఎటు పోయింది, విద్యార్థినులకు స్కూటీ లేటు పోయాయి, రైతు బీమా ఏమైంది, రైతు రుణమాఫీ పూర్తి చేయలేదు, రైతు భార్యకు 2500 రూపాయలు ఏమయ్యాయి అంటూ పలు విధాలుగా ప్రశ్నించారు. రసూల్ కాంగ్రెస్ ప్రభుత్వం భే షర్టుగా రైతులకు క్షమాపణ చెప్తూ రైతుబంధు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు రైతుల తలుచుకుంటే ప్రభుత్వాలు గద్దె దిగుతాయని సంగతిని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తు చేసుకుంటూ ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు కర్ర సోమిరెడ్డి, మండల సమన్వయ కమిటీ నాయకుడు లాల్ మహమ్మద్, మాజీ ఎంపీటీసీలు బొడ్డు శోభ, విజయ్ కుమార్, నాయకులు మాచర్ల సుదర్శన్, జోగు శేఖర్, మండల పార్టీ అధికార ప్రతినిధి బేరె హరీష్, భైరపాక జోజి, బొడ్డు భాస్కర్, బాలరాజు, బండ మాధవరెడ్డి,మధు, తోకల అశోక్ రెడ్డి, తొట్టి చేరాలు, బొడ్డు ప్రతాప్, బొడ్డు రమణాకర్, రంజిత్ రెడ్డి రాము, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# భారతీయ ప్రమాణాల బ్యూరోతో ఎన్.ఐ.టీ వరంగల్ అవగాహన ఒప్పందం

## - ఆన్‌లైన్‌లో పాల్గొన్న కేంద్ర వినియోగదారుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి




కాజీపేట డిసెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య) భారతీయ ప్రమాణాల రూపకల్పన, పరిశోధనలో సాంకేతిక విద్యార్థులను భాగం చేసేందుకు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) తో ఎన్.ఐ.టీ వరంగల్ అవగాహన ఒప్పందం చేసుకుంది. సోమవారం బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ 78వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ఆన్‌లైన్ వేదికగా పాల్గొన్న కేంద్ర వినియోగదారుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, వినియోగదారుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి నిధి ఖారే, బీఐఎస్ డీజీ ప్రమోద్ కుమార్ తివారీ సమక్షంలో బీఐఎస్ హైదరాబాద్ శాఖ డైరెక్టర్ పీవీ శ్రీకాంత్, ఎన్ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ విద్యాధర్ సుభూధి ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా బీఐఎస్ డైరెక్టర్ పీవీ శ్రీకాంత్ మాట్లాడతూ.. 78 ఏళ్లుగా భారతీయ ప్రమాణాల రూపకల్పనలో బీఐఎస్ విశేష సేవలందిస్తుందని.. ఐఎస్ఐ మార్కు, బంగారు ఆభరణాలకు హాల్మార్కు, ఎలక్ట్రానిక్ ఉత్పత్తులకు రిజిస్ట్రేషన్ మార్కుల ద్వారా వినియోగదారులకు భరోసానిస్తోందన్నారు. ప్రమాణాల గురించి విద్యార్థులకు విస్తృత అవగాహన కల్పించేందుకు, సాంకేతిక పరిశోధనల్లో భాగం చేసేందుకు దేశవ్యాప్తంగా ప్రఖ్యాత విశ్వవిద్యాలతో బీఐఎస్ ఒప్పందం చేసుకుంటుందన్నారు.

ఈ ఒప్పందంలో భాగంగా ఎన్ఐటీ విద్యార్థులకు ప్రమాణాల రూపకల్పనతో పాటు సాంకేతిక కమిటీల్లో సభ్యులుగా చేరేందుకూ అవకాశం కల్పిస్తామన్నారు. కళాశాల కేంద్రంగా పరిశోధనలు చేసేందుకూ సహకరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు శ్రీనివాసాచార్య, రతీష్ కుమార్, వేణు వినోద్, శిరీష్, శ్రీనివాసరావు, బీఐఎస్ జాయింట్ డైరెక్టర్ రాకేశ్ తన్నీరు, ఎస్‌పీఓ అభిసాయి ఇట్ట తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన అంగన్వాడీ ఉపాధ్యాయులకు ఆయాలకు ఘన సన్మానం





### ముఖ్య అతిదిగా పాల్గొన్న సి డి పి ఓ డోబేరా.

వర్దన్నపేట.డిసెంబర్06(మేజర్ న్యూస్ సూర్య):- వర్దన్నపేట పట్టణ కేంద్రంలో జిల్లాలో అంగన్వాడీ ఉపాధ్యాయులుగా, ఆయాలుగా పనిచేసి పదవి విరమణ పొందుతున్న 31మందికి పట్టణ కేంద్రంలోని భారతీయ నాటక కళాసమితి ప్రాంగణంలో వారు చేసిన సేవలకు ప్రతిఫలం గాను సభ అధ్యక్ష భాధ్యత వహించిన సి డి పి ఓ, ఆధ్వర్యంలో షాలువతో సత్కరించి జ్ఞాపికను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సి డి పి ఓ,ఆయా ఉపాధ్యాయులను, ఆయాలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఘత కొన్ని సంవత్సరాలనుండి ప్రభుత్వం నుండి గౌరవ వేతనం లేకున్నా చాలీ చాలని జీతభత్యాలతో వారి వృత్తిని కొనసాగించి కొన్ని వందల వేళ పిల్లలకి, గర్భినీలకి, బాలింతలకి, విశిష్ట సేవ అందించిన ఉపాధ్యాయుల, ఆయాల సేవలు చిరస్మరనీయమని కొనియాడారు. అంతే కాకుండా వారు ఎంతోమంది మనసులో నిలిచిపోతారని, వారి సేవలని గుర్తుంచుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ సూపర్ వైజర్ లు లలిత, విజయలక్ష్మి, నీరాజనం, సి ఐ టి యూ జిల్లా సహాయ కార్యదర్శి సాంబయ్య,ఇతర అధికారులు,నాయకులు, వర్కింగ్ అంగన్వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఏఆర్ కానిస్టేబుల్ కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి సురేఖ




వరంగల్ ప్రతినిధి జనవరి6 మేజర్ న్యూస్ (సూర్య)ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన శివనగర్ కు చెందిన ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ శ్రీరాం రాజుకు మంత్రి కొండా సురేఖ నివాళి అర్పించారు. శివనగర్ లోని వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులను వారి నుంచి తెలుసుకున్నారు. శ్రీరాం రాజు భార్య, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం తరఫున వారికి అందాల్సిన ప్రయోజనాలతో పాటు, వారికి అన్ని విధాల సహాయ సహకారాలను అందిస్తామని మంత్రి సురేఖ భరోసానిచ్చారు.

# వినతిపత్రం అందజేత.



కురవి, జనవరి 6,మేజర్ న్యూస్ (సూర్య ):కురవి మండలంలో ప్రతి గ్రామపంచాయతీకి 20 ఇళ్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ కురవి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా సీఈఓ ఇందిరమ్మ ఇండ్ల పథకం స్పెషల్ ఆఫీసర్ పురుషోత్తం కు సోమవారం కురవి ఎంపీడీవో కార్యాలయం లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గంధసిరి శ్రీనివాస్ సిపిఎం పార్టీ కురవి గ్రామ కార్యదర్శి కట్ల కృష్ణయ్య నాయకులు,గంధసిరి జ్యోతిబసు, కొలిపాక వీరేందర్, మురళి, బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులు రావుల రవి చందర్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎంపీ మాలోత్ కవిత



కేసముద్రం,డిసెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య): రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర సభ్యులు,బారాస మహబూబాబాద్ జిల్లా నాయకులు రావుల రవిచందర్ రెడ్డి ఇటీవల మోకాలు శాస్త్ర చికిత్స చేయించుకుని హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా మానుకోట నియోజకవర్గ మాజీ ఎంపీ,బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత సోమవారం రావుల రవి చందర్ రెడ్డి స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం రవి చందర్ రెడ్డి సతీమణి తాళ్లపూస పల్లి గ్రామ మాజీ సర్పంచ్ రావుల విజిత రవిచందర్ రెడ్డితో మాట్లాడి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మాజీ ఎంపీ మాలోత్ కవిత వెంట తాళ్ళపూసపల్లి, సర్వాపురం గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

# రైతన్నలను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం





### రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతన్నలు పాతరెస్తారు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ ప్రతినిధి జనవరి6 మేజర్ న్యూస్(సూర్య)తెలంగాణ రైతులు కాంగ్రెస్ పాలన వస్తే రైతులు భాగుపడుతారని నమ్మి ఓటేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రైతులను నట్టేట ముంచేసింది అని వరంగల్ తూర్పు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక రైతులకుఎకరానికి 15000 ఇస్తామని చెప్పి ఇప్పుడు 12000 లకు కుదించి రైతులను కాంగ్రెస్ పార్టీ మోసానికి ఒడిగట్టింది అని అన్నారు.కాంగ్రేస్ ప్రభుత్వం చేసిన మోసానికి వ్యతిరేకంగా రైతంగానికి సంఘీభావంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సోమవారం వరంగల్ తూర్పు ఖిలా వరంగల్ ఫోర్ట్ రోడ్డు పెట్రోల్ పంప్ జంక్షన్ వద్ద తెలంగాణ మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో రైతన్న మద్దతుగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ ఎకరానికి 15 వేలు ఇస్తామని 12 వేలకు కుదించి రైతన్నల పొట్ట కొట్టడం మంచిది కాదని అన్నారు.ఇలా రైతులకు జూట మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి వారి పొట్ట కొట్టిన రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వంను అదే రైతన్న సోదరులు మట్టిలో పాతరెస్తారని తెలిపారు.బిఅర్ఎస్ ప్రభుత్వం రైతుల ను కేసీఆర్ రాజుగా చూస్తే రైతన్న పాలిట రేవంత్ రెడ్డి రాబందు గా మారారు అన్నారు.తెలంగాణ చరిత్ర లో రేవంత్ రైతు ద్రోహిగా మిగిలిపోతారని,రైతంగానికి చేసిన ద్రోహం తెలంగాణ లో గుర్తిండిపోతుంది అన్నారు. అలాగే స్థానిక శాసనసభ్యరాలు జిల్లా మంత్రి ఈ నియోజకవర్గం సమస్యలను కూడా పట్టించుకోవడం లేదని, నియోజకవర్గం అభివృద్ధి ని అంధకారంలో ముంచేసారు అని గుర్తు చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చాలి లేని పక్షంలో రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కేటీఆర్ ఆధ్వర్యంలో తీవ్ర పరిణామాలు ఎదురుకుంటారు అని నరేందర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, మారుపల్ల రవి, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### బిటి రోడ్డు కి శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

### వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నడుస్తుంది: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





వర్ధన్నపేట.డిసెంబర్06(మేజర్ న్యూస్ సూర్య) వర్ధన్నపేట మండల పరిధిలోని ఇల్లంద గ్రామం నుంచి జగన్ తండా, చంద్రు తండా లను కలుపుతూ పర్వతగిరి వరకు ఆర్ %డ% బి నిధులు సుమారు 4.5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోతున్న బి.టీ రోడ్డు కు శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంతన్న నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం జోడేద్ల మాదిరి సాగుతున్నాయని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు లు, ఆరోగ్య శ్రీ కార్డులు అందిచమని మళ్ళీ నేటి ఇందిరమ్మ ప్రభుత్వంలో త్వరలో అర్హులకు రేషన్ కార్డులను,డిజిటల్ ఆరోగ్యశ్రీ కార్డుల జారికీ ప్రభుత్వం సన్నద్ధం అవుతుందాన్నారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం నిర్మించడానికి సిద్ధంగా ఉందన్నారు. డిజిటల్ రేషన్, హెల్త్ కార్డుల ప్రక్రియకు ప్రభుత్వం పైలట్ ప్రాజెక్ట్ క్రింద ఒక పట్టణం, ఒక గ్రామాన్ని ఎంచుకునే విషయాన్నీ గుర్తు చేశారు.. అలాగే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రైతు రుణమాఫీ చేసిన గొప్ప ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మరియు రైతులకు ఈ నెల జనవరి 26 నుంచి ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా పథకం క్రింద ఏడాదికి 12000 ఇవ్వనున్న ప్రభుత్వం మన ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు ఇది చేతల ప్రభుత్వం దయచేసి ప్రజలందరూ బిఆర్ఎస్ బిజెపి నాయకుల మాయమాటలకు మోసపోకుండా అన్నం పెట్టే కాంగ్రెస్ పార్టీని హక్కున చేర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ను దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు



కాజీపేట డిసెంబర్ 06 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట కేంద్రంలో కాజీపేట బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతులకు రైతు భరోస రైతు డిక్లరేషన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సమక్షంలో రైతులకు భరోస ఇది సోనియా గాంధీ కోరిక మేరకు రైతులకు భరోస ఇస్తున్ననని వరంగల్ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో 15వేల రూపాయలు ప్రకటించి రైతులకు 12వేలు ఇస్తామని రైతులను మోసం చేసినందుకు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్బన్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి గబ్బేట శ్రీనివాస్, ఎండీ అఫ్జల్, బరిగేల వినయ్, కొండ్రా శంకర్, ఎండీ సోని, మాతంగి మోహన్, ఎండీ హుస్సేన్, సిరిపాక కాళేశ్వరం శ్రీకాంత్, కుమార్, మంద శ్రీనివాస్, నయీమ్ జుబేర్, రాబర్ట్, మాచర్ల ప్రభాకర్, సుంచు రఘురామ్, గొర్రె సంతు, బొడ్డు శ్రీను, అబ్దుల్ రెహమాన్ పాల్గొనగా. నార్లగిరి రమేష్, బాచి, చందర్ లను కాజీపేట పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది.

## రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా హర్షణీయం

### - యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆవుల సురేష్

### - అర్హులైన ప్రజలకు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు

దంతాలపల్లి జనవరి06 (సూర్య మేజర్ న్యూస్) రైతులు,పేదలకు



ప్రయోజనం చేకూర్చేఈ మూడు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి తేవడం హర్షణీయం అని దంతాలపల్లి మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఆవుల సురేష్ అన్నారు ఏర్పాటు చేసిన పత్రిక విలేకర్ల సమావేశంలో ఆయన ఆదివారం మాట్లాడుతూ రైతు బరోసాకింద వ్యవసాయ యెగ్యమైన భూములకు ఎకరాకు12000 రూపాయల చొప్పున అందించనున్నట్లు,పెదారైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డు లేని ప్రజలకు అందించడం రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం హర్షణీయం అని అన్నారు,ఈ పథకాలుగణతంత్ర దినోత్సవం సందర్భంగాజనవరి 26, 2025 నుండిఅమలు చేయబోతున్నందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని గత పాలకులు మోపినఅప్పుల భారం ఎంతున్నఅన్నదాతకు ఇచ్చిన మాటకోసం ఆరునూరైనా నిలబెట్టుకోవాలన్న తపన ఈ నూతన సంవత్సరాన%ఔ%రైతన్న జీవిత వెలుగులు నింపాలన్న ఇటివల జరిగిన కేబినెట్ సమావేశంలోచారిత్రక నిర్ణయాలు తీసుకున్నా తెలంగాణ మంత్రి మండలి కీ ముఖ్యమంత్రి మరియు డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచం

## చెరువులు ఆక్రమనకు గురికాకుండా కాపాడాలి

### -ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు ఆదినారాయణ



మంగపేట, జనవరి 6, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లా మంగపేట మండలంలోని 23 రెవెన్యూ గ్రామాల పరిధిలో ఉన్న 150 చెరువులు కుంటలు ఆక్రమను గురికాకుండా కాపాడాలని ఆదివాసి ప్రజాసంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ మండల అధ్యక్షుడు పోలెబోయిన ఆదినారాయణ సోమవారం మండల తాహసిల్దార్ తోట రవీందర్ ను కలిసి రిఫరెండేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ మండలంలో ఉన్న సుమారు 150 చెరువులు, కుంటలలో ఎన్ని ఆక్రమణకు గురి అయ్యాయో ఎన్ని ఉన్నాయో వివరాలు తెలుపాలని అన్నారు. కార్యక్రమంలో ఆదివాసి ప్రజాసంఘాల ప్రధాన కార్యదర్శి తాటి నాగరాజు మరియు జేఏసీ నాయకులు తోలేం నరసింహారావు అన్నేబోయిన సమ్మయ్య తోలేం సుధాకర్ పూనెం ప్రశాంత్ కోరెం సంతోష్ కోరెం మొగిలి తదితరులు పాల్గొన్నారు.

# నేడు సహస్రాధిక రుచికర చిత్రాన పూజ



స్వయంగా భగవంతునికి భక్తులు నివేదనాన్ని అందించే సువర్ణ అవకాశం

సంవత్సరంలో ఈ ఒక్కరోజే జరిగే విశేష పూజ

కాజీపేట డిసెంబర్ 06 మెజార్ న్యూస్ (సూర్య) హనుమకొండ జిల్లా కాజీపేట స్వయంభూ శ్రీ శ్వేతార్క మూల గణపతి స్వామి వారి దివ్య క్షేత్రంలో నేడు సహస్రధిక రుచికర చిత్రాన్న పూజ సందర్భంగా గణపతి దీప క్షేత్రంలో రకరకాల పూలతో ఏర్పాటు చేయడమైనది సంవత్సరంలో ఒక్కరోజు మాత్రమే స్వయంగా భక్తులచే గణపతికి ప్రసాద నివేదన జరుగుతుంది కావున రేపు రాష్ట్ర నలుమూలల నుంచి అనేకమందిలో భక్తులు స్వామివారి దర్శన నిమిత్తం విచ్చేసేటువంటి ఈ తరణం లో భక్తులకు స్వామి దర్శన నిమిత్తమై పూజ నిమిత్తమై ఏర్పాట్లు పూర్తి చేయడమైనది. కేవలం కిలో– కిలో పావు ప్రమాణం కలిగిన చింతపండుతో మాత్రమే చేసినప్పుడు ఎవరైనా భక్తులు అందించమన్నారు. ఈ సందర్భంగా స్వామి సన్నిధిలో జరిగే పూజా కైంకర్యాలలో మార్పులు చేస్తూ నేడు ఉదయం 6 గంటలకు పంచామృత పంచవలన అభిషేకము 8.30 నిమిషాలకు అర్చన హారతి తీర్థ ప్రసాద వితరణ. ఉదయం 9 గంటలకు అన్నపూర్ణాదేవి అభిషేకము. 10 గంటలకు నిత్య సహస్ర మోదక గణపతి హెూమం మరియు సస్య వృద్ధి పాశుపత హెూమం. 11 గంటలకు సిద్ధిబుద్ధి సమేత గణపతి కళ్యాణం. మధ్యాహ్నం ఒంటిగంటకు అన్నదానం తిరిగి సాయంత్రం నాలుగు గంటలకు నిత్య ద్వారా ప్రదోషకాల పూజ. ఆరు గంటల 30 నిమిషాలకు సహస్రాధిక రుచికర చిత్రాన పూజ అన్నపూర్ణాదేవి పూజ మరియు పౌష్య లక్ష్మి పూజ 8 గంటలకు అన్న ప్రసాద వితరణ. కావున, సమయాలను భక్తులు గమనించవలసిందిగా తెలిపి ఉన్నారు. నేటి పూజలో భక్తులో భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆలయ నిర్వాహకులు అయినవోలు రాధాకృష్ణశర్మ, సాయి కృష్ణ శర్మ కోరారు.

# కామారెడ్డి డిక్లరేషన్‌ను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి



### బిజెపి ఓబీసీ మోర్చా డిమాండ్

కేసముద్రం,డిసెంబర్ 6, మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో సోమవారం ఓబీసీ మోర్చా సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగిపండ్ల అశోక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల హామీల్లో భాగంగా కామారెడ్డి డిక్లరేషన్ కామారెడ్డి బహిరంగ సభలో ప్రకటించిన విధంగా స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించుతామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల బడ్జెట్ బీసీలకు కేటాయిస్తామని హామీ సైతం అమలు కాలేదని, గత సంవత్సరం ఈ సంవత్సరానికి 20వేల కోట్లు మొత్తం 40 వేల కోట్ల రూపాయలు బడ్జెట్ ప్రకటించాలని బిజెపి ఓబిసి మోర్చా తరపున డిమాండ్ చేశారు.బీసీలకు న్యాయం జరగకుంటే ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో గ్రామస్థాయి నుండి ఉద్యమం చేపట్టి బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం జరుపు తామని తెలిపారు. బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా అధికారం వచ్చిన ఆరు నెలల్లో బీసీల రిజర్వేషన్ పెంపు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రస్తుతం బీసీల రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్, భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి,మండల నాయకుడు బొల్లోజు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## నేటి మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

### -యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఇస్సార్ ఖాన్



మంగపేట, జనవరి 6, సూర్య(మేజర్ న్యూస్):ములుగు జిల్లాలోని నిరుద్యోగ యువత నేడు జరిగే మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎంప్లాయిమెంట్ జనరేషన్ మార్కెటింగ్ మిషన్ ద్వారా నేడు గోవిందరావు పేట మండలంలోని చల్వాయిలో గల పి ఎస్ ఆర్ గార్డెన్ లో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన యువతకి వివిధ ప్రైవేట్ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే కాకుండా ట్రైనింగ్ కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో సుమారు 50 కంపెనీలు పాల్గొని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## ట్రాక్టర్ ద్విచక్ర వాహనం ఢీ కొని ఒకరు మృతి



కురవి, జనవరి 6,మేజర్ న్యూస్ (సూర్య ):ట్రాక్టర్ ఢీ కొని వ్యక్తి మృతి చెందిన సంఘటన కురవి మండలంలోని నేరడ శివారు రాయినిపట్నం క్రాస్ రోడ్డు వద్ద జరిగింది. కురవి మండలం లోని చీమ్లా తండాకు చెందిన ధారావత్ సేవియా(42) సోమవారం రాత్రి ద్విచక్ర వాహనంపై బంగ్యాతండా నుంచి రాయినిపట్నం క్రాస్ రోడ్ వద్దకు వెళు తుండగా ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

# రైతు భరోసా పై ధర్నా చేసిన బిఆర్ఎస్ శ్రేణులు





### తప్పుడు హామీలతో రైతులను మోసం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం: బానోత్ సారంగపాణి

### రైతుల కోసం భారీ సంఖ్యలో పాల్గొన్న బిఆర్ఎస్ కార్యకర్తలు

నల్లబెల్లి జనవరి 6 మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండలం శనిగరం క్రాస్ జాతీయ రహదారి 365పై రైతు భరోసా తో మోసం చేశారని కాంగ్రెస్ పార్టీ వైఖరికి నిరసనగా నర్సంపేట మాజి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలమెరకు నల్లబెల్లి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సారంగపాణి ఆధ్వర్యంలో మండల పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నా చేపట్టారు. రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా రైతు డిక్లరేషన్ లో రైతు బంధు ను పేరు మార్చి రైతు భరోసాగా సంవత్సరంలో ఎకరానికి 15000 ఇస్తానని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు భరోసా ని 12 వేలు ఇస్తామని చెప్పడం ఆంక్షలు విధించడం. ఇది కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల కుట్రపూరిత చర్య అన్నారు. 6 గ్యారంటీ ల పేరుతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత ఆరు గ్యారెంటీలను మూసీ నదిలో కలిపి తెలంగాణ ప్రజల ను మోసం చేసిందఅని. ఇచ్చిన హామీలను నెరవేర్చి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని లేనట్లయితే ఇంకా ఇలాంటి ధర్నాలు రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు ఈ కార్య క్రమంలో ప్యాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీ ధర్, మాజీ ఎంపీపీ కక్కేర్ల శ్రీనివాస్, రాజేశ్వర్ రావు. నల్లబెల్లి మాజీ సర్పంచ్ రాజారాం ,పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త పల్లి కోటి లింగా చారి, గందే శ్రీనివాస్ , శివాజీ , మామిండ్ల మోహన్ రెడ్డి, తక్కళ్ళ పల్లి మోహన్ రావు తో పాటు నల్లబెల్లి మండల బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం విచ్చల విడిగా అప్పులు చేసింది

### 600 ఏకరాలు ఉన్న మల్లారెడ్డికి,100 ఏకారలు ఉన్న దయాకర్ రావు కు రైతు బందు ఇచ్చింది

### ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు యెద్దు సత్యం

వర్ధన్నపేట.జనవరి06(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట మండలంలోని, ఇలాంద గ్రామ పరిధిలోని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా వెంకటయ్య,సత్యం లు మాట్లాడుతూ. ఏడు లక్షల కోట్ల అప్పులతో ఉన్న టైమ్ లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే 22 వేల కోట్ల రూపాయలు రుణ మాఫీ చేయడం జరిగింది అని దేశంలో ఏ రాష్ట్రంలో కూడా జరుగలేదు అని బీజేపీ పార్టీ అధికారం లో ఉన్న రాష్ట్రాలలో కూడా జరుగులేదు ఇలాంటి నిర్ణయాలు 75 సంవత్సరాల లో ఏనాడూ తీసుకోలేదు అని బిఆర్ఎస్ ప్రభుత్వంలో రాళు ్ళ,రప్పలు,గుట్టలు,రోడ్లు,వెంచర్లు,పరిశ్రమలు,మైనింగ్ భూములకు ప్రభుత్వం సేకరించిన భూములకు రీయల్ ఎస్టేట్ వెంచరులకు రైతు బందు ఇచ్చింది.కానీ రేవంత్ రెడ్డి సర్కార్ సాహసోపేత నిర్ణయం తీసుకోని అలాంటి




భూములకు ఇవ్వండం అని ఖరాఖండిగా తెల్చి చెప్పడం జరిగింది అని 600 ఏకారాలు ఉన్న మల్లారెడ్డికి,100 ఏకరాలు ఉన్న దయాకర్ రావు,వందల యేకరాలు ఉండి వెంచర్లు వేసిన ఆరూరి రమేష్ లాంటి వాళ్లకు రైతు బరోసా రాదు కనుకే వాళ్ళు రోడ్ల మీద కూర్చొని ధర్నాలు చేస్తున్నారు బిఆర్ఎస్ నేతలకు చిత్త శుద్ధి ఉంటే గత పది సంవత్సరాలుగా తీసుకున్న రైతు బంధు పైసలను ప్రభుత్వానికి వాపసు ఇచ్చి నిజాయితీని నిరూపించుకోవాలి అని డిమాండ్ చేశారు గత ప్రభుత్వం ఏనాడైనా బోనసు ఇచ్చిందా? కానీ రేవంత్ రెడ్డి సర్కార్ క్వింటాలుకు 500/- చొప్పున బోనసు ఇచ్చి రైతులను ఆదుకోవడం జరిగింది అని పేర్కొన్నారు.రైతు బోనస్ వల్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.అని తెలిపారు ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసాను 10 వేల నుండి 12 వేలకు పెంచడం జరిగింది అని కెసిఆర్ ధనికుల కోసం పరిపాలించాడు అని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమములో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబిడి రాజీ రెడ్డి,మాజీ జెడ్పీటీసీ కమ్మాగొని ప్రభాకర్ గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొశాల వెంకన్న గౌడ్,టెంపుల్ చైర్మన్ మైధం బుచ్చి మల్లు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రతి బాను,మార్కెట్ కమిటీ డైరెక్టర్ యెద్దు శ్రీనివాస్,మైనార్టీ మండల అధ్యక్షుడు ఎండీ అక్బర్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుంటి కుమారస్వామి,గడ్డం సమ్మయ్య గౌడ్,ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిదుముల్ల భాస్కర్,కోతపెల్లి,ల్యాబర్తి,బొక్కలగుడెం గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకినేని వెంకన్న,తుళ్ళ రవి, మడిధ ప్రశాంత్ లు పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక






**సమాచారం ఇచ్చిన కనీసం కన్నెత్తి చూడని పోలీసులు**

**మొద్దు నిద్ర వీడని అధికారులు**

**తాటి వనలను కూల్చి మరి మట్టిని ఇసుకగా మారుస్తున్న వైనం**

**జీవనోపాధి కోల్పోతున్నాం అని చెప్పినపట్టించుకోని ఎక్సైజ్**

**గత కొద్ది రోజులుగా అక్రమ ఇసుక రవాణా పై**

**పట్టించుకోని సంబంధిత అధికారులు**

**అధికారుల దృష్టికి  తీసుకెళ్లిన పట్టించుకోవడం**

**లేదు  అని స్థానికుల ఆవేదన**

**కలెక్టర్ స్పందించి అక్రమ ఇసుక తవ్వకాలపై చర్యలు**

**తీసుకోవాలి అని  స్థానికుల డిమాండ్**

వర్ధన్నపేట.జనవరి06(మేజర్ న్యూస్ సూర్య)వర్ధన్నపేట మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక. ఆకేరు వాగు పరిసర ప్రాంతాలలో ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు జరుపుతూ గీతకార్మికులకు సంబంధించిన తాటి వనాన్ని కూల్చేస్తూ ఇసుక రవాణా జరుపుతున్నారని పోలీసులకు సంబంధిత అధికారులకు  సమాచారం ఇచ్చిన చూద్దాంలే అని సమాధానమిచ్చిన అధికారుల తీరును బట్టి  ముడుపులు ముట్టినవి  అని స్థానికులు అనుమానలు వ్యక్తం చేస్తున్నారు మండల కేంద్రంలోనే ఇలాంటి సంఘటన జరుగుతున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న పోలీసుల తీరును చూసి నివ్వెర పోతున్న పట్టణ ప్రజలు   ఇప్పటికేనా జిల్లా కలెక్టర్ స్పందించి అధికారులపై చర్యలు తీసుకోవాలి అని ప్రజలు వాపోతున్నారు

